# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 29- ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 33 | పేజీలు 09 | వెల : 6/-





## ఖబ్జాలకు గురౌతున్న..

# చెరువులు, కుంటలు, నాలాలు!

- ముఖ్యమంత్రి ఆదేశాలను పాటించని జిల్లా కలెక్టర్లు ఆయా శాఖల అధికారులు
- తెలంగాణ జిల్లాలలో కనుమరుగైపోతున్న గొలుసు కుంటలు, చెరువులు, నాలాలు?
- సంబంధిత అధికారుల కన్నుసనలలో సాగు తాగు నీటిని అందించే చెరువుల ఆనవాళ్లు చెరిపేస్తున్న రియల్టర్లు, భూస్వాములు, నేతలు
- గత నాలుగు నెలల క్రితం జిల్లా కలెక్టర్ల సారథ్యంలో చెరువులు, కుంటలు, నాలాలను గుర్తించి జియో స్పాట్ లైట్ జియో చిత్రాలను రూపొందించమన్న ప్రభుత్వం
- గ్రామ ఖాస్రాపహనీ రికార్డుల నన్నుసరించి ప్రతి గ్రామంలో కలిగి ఉన్న చెరువులు, కుంటల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల హద్దులను నిర్ణయించమన్న ప్రభుత్వం
- ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కిపెట్టిన రెవిన్యూ, చిన్న నీటిపారుదల అధికారులు, హెచ్ఎండిఏ ఇంజనీర్లు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు?
- జిల్లా కలెక్టర్లు సైతం ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా కుంటలు చెరువులు నాలాల పరిరక్షణ కోసం అధికారులతో నిర్వహించని సమావేశాలు?
- ప్రతి జిల్లాలో హైడ్రా లాంటి సంస్థ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రితో కోరిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య







టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

దశాబ్దాల తరబడి గోట్టపు బావులపై ఆధారపడి జీవిస్తున్న తెలంగాణ దక్కన్ ప్రాంతాన్ని పాలించిన కాకతీయులు, బహమనీయులు, కుతుబ్ షాహి రాజులు ప్రతి గ్రామాలలో భూగర్భ జలాల మట్టాలను పెంచి ఊరూర ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించాలన్న ఆశయంతో గొలుసుకట్టు చెరువులను నిర్మించారు. కాలక్రమేణా ప్రభుత్వ ఆయా శాఖల అధికారులు, వివిధ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యాలతో తెలంగాణ జిల్లాలలో కనుమరుగై పోతున్న గొలుసుకట్టు కుంటలు, చెరువులు, కాలువ భూములతో పాటు ప్రభుత్వ భూములు, ఎండోమెంట్ భూములు, వక్ఫ్ భూములు భవిష్యత్తుతరాల కోసం పరిరక్షించి ఉంచాలన్న ఆలోచనతో రాష్ట్ర యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలో హైడ్రా సంస్థలను ఏర్పాటు చేశారు. ఆ సంస్థ మంచి ఫలితాలను సాధించడంతో తెలంగాణ జిల్లాలలో కూడా హైడ్రా లాంటి సంస్థను నియమించి చెరువులు, కుంటలు కాలువ భూములతో పాటు ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్, బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు.

**ఇది ఇలా ఉండగా..**

హైదరాబాద్ హెచ్ఎండిఏ పరిధిలోని జిల్లాలలో సుమారు 3532 చెరువులు,కుంటలు, నాలా భూములు ఉంటాయి. ముఖ్యంగా అయ్యా జిల్లాలోని స్వార్థపూరిత అవినీతి రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి రియాల్టర్లకు జారీ చేసే నాలా కన్వర్షన్ సర్టిఫికెట్ల వల్ల పంటలు పండే వ్యవసాయ తరి భూములకు సైతం పడవ భూములుగా మారి వునికిని కోల్పోపోతున్నాయి. ఇదే అదనుగా పట్టా భూములకు ఆనుకొని ఉన్న గొలుసు కుంటలు, చెరువులు,నాలాల భూములను అక్రమించుకున్న

మిగతా 9లో..

## కడిగిన ముత్యంలా బయటపడతా



- శంషాబాద్ విమానాశ్రయంలో గులాబీ శ్రేణుల సందడి
- నేడు ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో తండ్రి కేసీఆర్‌తో భేటీ
- పోరాటం కొనసాగిస్తా.. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుంది : కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఐదున్నర నెలలు తనను అన్యాయంగా జైల్లో నిర్బంధించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వాపోయారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తుందని.. అపవాదుల నుంచి తాను కడిగిన ముత్యంలా బయటపడతానని చెప్పారు. ప్రజాక్షేత్రంలో తన పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో అరెస్టయి, ఐదున్నర నెలలు తిహాడ్ జైల్లో ఉన్న కవిత.. బెయిల్ లభించడంతో బుధవారం ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. బంజారాహిల్స్‌లోని తన నివాసానికి వచ్చిన ఆమెకు కేటీఆర్ సతీమణి శైలిమ హారతిచ్చి లోపలికి ఆహ్వానించారు. అక్కడ సమీప బంధువులు, పార్టీ ముఖ్యులను ఆమె పలకరించారు. ఇంట్లోకి వెళ్లాక తల్లి శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. పూజా మందిరంలోకి వెళ్లి ప్రార్ధనలు చేశారు. అనంతరం భర్త అనిల్‌కుమార్‌కు పాదనమస్కారం చేసి.. అన్న కేటీఆర్‌కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్లు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. అంతకుముందు.. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం రాత్రి 9:10 గంటలకు తిహాడ్ జైల్లోంచి కవిత బయటకొచ్చారు. 9:40 గంటలకు ఢిల్లీ వసంత్ విహార్‌లోని బీఆర్ఎస్ కార్యాలయానికి చేరుకున్నారు.రాత్రి అక్కడే బస చేశారు.

మిగతా 9లో..



## డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిషరణ

- రూపురేఖలు మార్చి ఏర్పాటు చేస్తాం
- ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం పెడ్తున్నం
- సచివాలయంలో తెలంగాణ తల్లి
- విగ్రహ భూమి పూజలో సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సచివాలయ ప్రాంగణంలో డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది తెలంగాణ బిడ్డల సమక్షంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దసరా వరకు మంచి రోజులు లేకపోవడంతో భూమిపూజ ముందుగా చేస్తున్నామని వివరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేరళ పర్యటనలో ఉండటం, మంత్రులకు ఇతర కార్యక్రమాలు ఉండటంతో హాజరుకాలేదని తెలిపారు. రాష్ట్ర పాలనకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఇక్కడే జరుగుతాయని అందుకే సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రజల అభిమతానికి తగినట్లు తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించే బాధ్యతను జేఎన్టీయూ ఫైన్‌ఆర్ట్స్ విభాగం కళాశాల ప్రిన్సిపాల్‌కు అప్పగించామని వెల్లడించారు. నెక్లెస్‌రోడ్, ట్యాంక్‌బండ్ చుట్టుపకల దేశం, రాష్ట్రం కోసం ఎంతో చేసిన అంబేద్కర్, ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, అంజయ్య, కాకా వెంకటస్వామి విగ్రహాలు, జైపాల్‌రెడ్డి సమాధి ఉన్నాయని, వీటిమధ్య రాజీవ్‌గాంధీ విగ్రహం లేకపోవడం లోటుగా కనిపించిందన్నారు. అందుకే

మిగతా 9లో..

## నేటి నుంచి జాతీయ ఉద్యాన ప్రదర్శన

### పీపుల్స్‌ప్లాజాలో ప్రారంభించనున్న మంత్రి తుమ్మల



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రం 16వ జాతీయ వ్యవసాయ ఉద్యాన ప్రదర్శనకు సిద్ధమైంది.నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వేదికగా గురువారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ ఉద్యాన శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేయనున్నారు. సెప్టెంబర్ 2వరకూ మొత్తం ఐదు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనకు దేశం నలుమూలల నుంచి వచ్చిన నర్సరీల నిర్వహాకులు , సేంద్రీయ ఎరువులు , ఇతర పరికరాల సంస్థల ప్రతినిధులు, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులు తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. వందలాది రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు, ఔషధ మొక్కలు, అలంకరణ మొక్కలు, మరగుజ్జ వృక్షాలు, తీగ జాతి మొక్కలు, వాటికి సంబంధించిన విత్తనాలు, దుంప మొక్కలు ఈ ప్రదర్శనలో కొలువుదీరుతు న్నాయి. చూపరులను కట్టిపడేసేలా ఉన్న వివిధ రకాల అరుదైన జాతులకు చెందిన మొక్కలు ఈ సారి ప్రదర్శనకు హైలెట్‌గా మారనున్నాయని ప్రదర్శన నిర్వాహకులు ఖలీద్ ఆహ్మద్ జమీర్ వెల్లడించారు. ఈ ప్రదర్శనలో మొత్తం 140కి పైగా స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. ప్రతిరోజు ఉదయం తొమ్మది గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకూ ప్రదర్శన ఉండనుంది.

## కూల్చివేతలపై తగ్గేదేలే!

- ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా హైడ్రా ఆగదు
- తొలుత చెరువుల్లోని నిర్మాణాలను కూల్చడమే లక్ష్యం
- తరువాత బఫర్‌జోన్లు, నాలాలు, పార్కులపై దృష్టి
- నా కుటుంబ సభ్యులకు ఆక్రమణలున్నాయని
- ఎవరైనా ఆధారాలు చూపిస్తే.. వాటినీ కూల్చివేస్తాం
- ప్రస్తుతానికి హైడ్రా విధానం హైదరాబాద్‌కే పరిమితం
- బీఆర్ఎస-బీజేపీ ఒప్పందం మేరకే కవితకు బెయిల్
- విలేకరులతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడ్రా కూల్చివేతల విషయంలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాలు ఎవరివైనా సరే కూల్చివేస్తామని తేల్చి చెప్పారు. 30 ఏళ్ల కిందట నిర్మించిన కట్టడాలైనా ఆక్రమణల్లో ఉన్నాయని తేలితే చర్యలుంటాయన్నారు. బుధవారం సచివాలయంలో మీడియాతో సీఎం ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మొదటగా చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై దృష్టి సారించామని, వాటిని తొలగించిన

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
29-08-2024


# మానవత్వం చాటుకున్న పోలీస్ శాఖ



## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

### దుర్గాపతి మరణం చాలా బాధాకరం

### జిల్లా ఎస్. పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో వీధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో అనుకోకుండా మరణించిన కానిస్టేబుల్ దుర్గాపతి కుటుంబానికి మెదక్ జిల్లా పోలీస్ శాఖలో గల తోటి సిబ్బంది అందరూ కలిసి దుర్గాపతి కుటుంబానికి రూ.80 వేల ఆర్థిక సహాయాన్ని ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి. అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కానిస్టేబుల్ దుర్గాపతి సేవలు మరువలేనియి అని, పోలీస్ శాఖ కుటుంబంలో ఒకరిని కోల్పోయామని అతని కుటుంబానికి పోలీస్ శాఖ తరపున అందరం అండగా ఉంటామని వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంటు వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు



టైమ్స్ ఆఫ్ వార్త -ఎల్బీనగర్ ప్రతినిధి

ఎల్బీనగర్ జోన్ హయత్ నగర్ సర్కిల్ 3 పరిధిలో డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య తెలిపారు. హయత్ నగర్ సర్కిల్ 3 పరిధిలోని మనసురాబాద్ హయత్ నగర్ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ లలో అత్యవసర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. బుధవారం నాగోల్ విలేజి, మనసురాబాద్ వీకర్ సెక్షన్ కాలనీ, భవాని నగర్, హయత్ నగర్ విలేజ్, బి.యన్.రెడ్డి నగర్ లోని సచివాలయ నగర్ లలో పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పెంటమాలజీ లో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఇంటింటికి వెళ్లి నీటి సంపుల్లో నీటిని పరీక్షించడం జరిగిందని, చాలా రోజులుగా నీటి ట్యాంకులలో నిల్వ ఉన్న నీటిని గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. దోమల లార్వాలను నీటి సంపుల్లో ఈ విధంగా పెంపొందించుకుంటాయో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఆల్ఫా సైబర్, మాత్రిన్ లిక్విడ్ గోడలకు స్ప్రే చేయడంతో పాటు నీటి సంపుల్లో డెమోపాస్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య దోమలు వ్యాప్తి చెందకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# లీజు గడువు ముగిసిన వ్యాపారం కొనసాగిస్తూ కోట్లాది రూపాయల అక్రమార్జన



## ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

### జరిమానా విధించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలంటూ

### బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

అబ్దుల్లా పూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామ పరిధిలోని ఏడు ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిని జనప్రియ ఇంజనీర్ సిండికేట్ క్రషర్ సంస్థవారు 2011 సంవత్సరం వరకు లీజుకు తీసుకొని డస్ట్ కంకర రాళ్ళను విక్రయిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని,లీజు గడువు ముగిసి 14 సంవత్సరాలు దాటిన తమ అక్రమ వ్యాపారాన్ని అలాగే కొనసాగిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ తాసిల్దార్ రవీందర్ దత్తుకు ఫిర్యాదు చేయడం జరిగింది. లీజు గడువు ముగిసి 14 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమంగా వ్యాపార నిర్వహిస్తున్న ఇంజనీర్ సిండికేట్ యాజమాన్యానికి జరిమానా విధించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలంటూ తహసిల్దార్ అరవింద్ దత్తుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో చిత్రం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంచల ధనరాజ్, చంచల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌ను ప్రమాద రహిత జిల్లాగా నిలుపుదాం

### అవగాహన సదస్సులో జిల్లా జడ్జి, కలెక్టర్, సీ.పీ పిలుపు

### హెల్మెట్ ధారణను అలవాటుగా మలుచుకోవాలని హితవు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ పిలుపునిచ్చారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ శాఖ, న్యాయ సేవాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ పరేడ్ మైదానంలో ట్రాఫిక్ నిబంధనలు, ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యకతపై హైస్కూల్, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్ నుంచి కోర్టు కాంప్లెక్ చౌరస్తా వరకు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ జరిపారు. జిల్లా జడ్జి, కలెక్టర్, సీ.పీ సైతం హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాల గురించి పోలీస్ కళాజాత బృందం సభ్యులు పాటలు, ప్రదర్శనల ద్వారా అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ.., ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారని, వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారని, చట్ట ప్రకారం మూడేళ్ళ వరకు కారాగార శిక్ష, రూ. 25 వేల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతించకూడదని, లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని జిల్లా జడ్జి హితవు పలికారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని విద్యార్థులకు హితవు పలికారు. ద్విచక్ర వాహనదారులే అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.. కలెక్టర్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ముఖ్యంగా అనేకమంది విద్యార్థులు, యువత సెల్ ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారని, ఈ వైఖరిని విడనాడి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులకు, ఇరుగుపొరుగు వారికి, బంధువులకు కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారి బాధిత కుటుంబాలకు ఎంత చేసినా వారికి కలిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నిజామాబాద్ జిల్లాను ప్రమాదాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. దేశంలో ప్రతి గంటకు 19 మంది మృత్యువాత... పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ.., దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి గంటకు 19 మంది మృత్యువాత పడుతున్నారని, నిజామాబాద్ జిల్లాలో గతేడాది 337 మంది, ఈ ఏడాది ఇప్పటికే 218 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో ద్విచక్రవాహనదారులు సంఖ్యనే అధికంగా ఉందని గణాంకాలతో సహా వెల్లడించారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశమని, ప్రతి ఒక్కరు ప్రమాదాల తీవ్రతను గుర్తించి వాటి బారిన పడకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. వాహనాల సంఖ్య పరంగా చూసినా టూవీలర్స్ ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం వాహనాల సంఖ్య 4,47,923 కాగా, అందులో ద్విచక్ర వాహనాలు 3,70,789 ఉన్నాయని ఆయన వివరించారు. అత్యధిక మంది హెల్మెట్ ధరించకుండా టూవీలర్స్ నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని, వారిలో 55 శాతానికి పైగా యువతనే బాధితులుగా ఉంటున్నారని సీపీ ఆవేదన వెలిబుచ్చారు. హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం బారి నుంచి తమనుతాము కాపాడుకోవచ్చని హితవు పలికారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలను ముమ్మరం చేశామని, అయితే ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని పిల్లలకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని తల్లిదండ్రులు, గురువులను కోరారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్థదాయకమని జాగ్రత్తలు సూచించారు. రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే, తల్లిదండ్రులు పడే మానసిక క్షోభ వర్ణనాతీతమని, తీవ్ర గాయాలపాలై అచేతనావస్థకు చేరితే ఇతరులపై ఆధారపడి జీవితం గడపాల్సి రావడం ఎంతో దుర్భరంగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జీలు కనకదుర్గా, టి. శ్రీనివాస్, ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జిలు ఎం. శ్రీకాంత్ బాబు, పి. పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. గోపికృష్ణ, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఖుష్బూ ఉపాధ్యాయ్, పి. శ్రీనివాస్ రావు, మేజిస్ట్రేట్లు వి. హరి కుమార్, చైతన్య, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణ, ఎంవిఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# రామయంపేట ఎస్ఐగా బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా రామయంపేట ఎస్ఐ గా ఇంతకుముందు పదవి బాధ్యతలు నిర్వహించిన ఎస్ఐ రంజిత్ కామారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లగా అతని స్థానంలో చేగుంట ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న బాలరాజు బదిలీపై రామయంపేట కు వచ్చి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఎస్ఐ బాలరాజు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బాలరాజు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో. ఈరోజు లోతుకుంట స్వామి వారి కుమారుడు మణిచరణ్ అనారోగ్య కారణాల వల్ల మరణించాడు, వారి కుటుంబానికి రూ.5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు.. లోతుకుంట స్వామి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్,దమెర అంజయ్య , జకిడి నర్సిరెడ్డి, కొప్పుల బాల రాజు,బుర్ర శ్రీ శైలం, మహేష్,మధు, సీను,కాదరి నరేష్, వేముల ఎట్టయ్య, ఎర్ర సాయి,మాటురి మెగులయ ,రెబస్ నరేష్, బ్రహ్మయ్య చారి, కోపుల దాసు, నల్ల సత్తయ్య జినుకల బాల నరసింహ, వేముల నరసింహ, ఎర్ర శ్రీను బాసానిశీనివాస్, మరి ముత్యాలు .సాయిలు అంజయ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరాత్రి వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో శివరాత్రి సరోజా సాయిలు మాజీ ఉపసర్పంచ్. కుమారుని పెళ్లి వేడుకకు హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కృష్ణయ్య మండల నాయకులు సహదేవు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ పెళ్లి వేడుకల్లో పాల్గొని వధూవరులు పెళ్ళికొడుకు వేణుగోపాల్ పెళ్లికూతురు ప్రియా (మాధవి) లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు.

# అదృశ్యమైన వివాహిత

### అదృశ్యం అయిన తల్లి కోసం చిన్నారులు ఎదురుచూపు

టైమ్స్ అఫ్ వార్త- చంద్రుగొండ

ఓ గృహిణి అదృశ్యమైన ఘటన మండల పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు గృహిణి భర్త బానోత్ సేవియా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామపంచాయతీ దుబ్బతండ గ్రామానికి చెందిన బానోతు సేవియాకు 11 సంవత్సరాల క్రితం జూలూరుపాడు మండలం సాయిరాం తండా కు చెందిన బానోతు సుజాత తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. సుజాత డిగ్రీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంది. అందులో భాగంగా నాలుగో తేదీన హైదరాబాదులో జరుగుతున్న టెక్నికల్ పోర్చు సర్టిఫికెట్ ఎగ్జామ్ కోసం ఈ నెల మూడో తేదీన హైదరాబాద్ వెళ్లింది. నాలుగో తేదీ ఉదయం 9 గంటల వరకు కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన ఆమె ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. హైదరాబాదులో ఉన్న బంధువుల ద్వారా ఎగ్జామ్స్ సెంటర్ దగ్గర, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వెతికించిన కూడా ఆమె ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆందోళన మరింతగా పెరిగింది. ఇదే విషయంపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో 5వ తేదీన భర్త ఫిర్యాదు చేశాడు. గృహిణి పిల్లలు భానోత్ ప్రణీత 10, గోపాల్ 7, తన తల్లి 25 రోజుల నుంచి కనిపించక పోవడంతో బెంగ పెట్టుకొని ఏడుస్తున్నారు. అమ్మ నువ్వు ఎక్కడున్నావు త్వరగా ఇంటికి రా అమ్మ అంటూ పిల్లలు ఏడుస్తున్న తీరు అందర్నీ కలిచివేస్తుంది. అదృశ్యమైన మహిళ ఎత్తు 5.5 అడుగులు, రంగు ఎరుపు, మహిళా అదృష్టమైన సమయంలో నలుపు రంగు దుస్తులు ధరించి ఉంది. ఆచూకీ తెలిసినవారు 9666032625 కు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



# దళితుల్లో కుల గణన చేపట్టిన తర్వాతే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

- ఎస్సీ ఉపకులాలను మాల, మాదిగ కులాలతో కలపొద్దు
- దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఉపకులాలను ఏ వర్గంలో చేర్చి 5 శాతం రిజర్వేషన్స్ కేటాయించాలి
- ఉపకులాలకు అన్యాయం చేస్తే మరోపోరాటానికి సిద్ధం
- ఎస్సీ వర్గీకరణ అమలుపై విధి విధానాలు రూపొందించేందుకు వెంటనే రిటైర్డ్ జడ్జితో కమిషన్‌ను ఏర్పాటు చేయాలి
- ఉపకులాల కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి
- ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కులగనన చేసిన తరువాతే శాస్త్రియంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, ఉపకులాలకు అన్యాయం చేయాలని, చూస్తే మరో పోరాటానికి సిద్దమని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు ముక్తకంఠంతో అన్నారు. ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు, ఉపకులాల సుధీర్ఘ పోరాటం వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని, వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలుచేస్తానని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ సుప్రీం కోర్టు చెప్పిన విధంగా అన్నీ రంగాలలో దళితుల్లో అన్యాయానికి గురైన కులాల పక్కా సమాచారం తీసుకున్న తరువాతే వర్గీకరణ చేయాలని సూచించింది కాబట్టి దళితుల్లో కులగనన చేపట్టిన తర్వాతే జనాభా దామాషా ప్రకారం శాస్త్రియంగా ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారు. ఇందుకోసం వెంటనే రిటైర్డ్ జడ్జ్ తో ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. వర్గీకరణ డిమాండ్ తెరమీదకు వచ్చిందే ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి వారి వాటా వారికి దక్కడం కోసం కానీ గత ఉమ్మడి రాష్ట్రంలో అమలు జరిగిన ఎస్సీ వర్గీకరణ వల్ల మాల, మాదిగ గ్రూపులలో చేర్చబడిన ఉపకులాలు అన్ని రంగాలలో తీవ్రంగా నష్టపోయారని, గతంలో ఏర్పాటు చేసిన రామచంద్ర రాజు, ఉషామేహరా, లోకూర్ కమిషన్లు స్పష్టంగా తెలుపుతూ ఉపకులాల అభివృద్ధి కోసం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వాలకు నివేదికలిచ్చారన్నారు. సుధీర్ఘ పోరాటం తరువాత ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు పచ్చ జండా ఊపిందని, కొంతమంది చేసే తప్పుడు ప్రచారాన్ని, రాజకీయ వొత్తిడిని పట్టించుకోకుండా, దళితుల్లో కులగనన చేపట్టి ఇన్నేళ్లుగా అభివృద్ధి ఫలాలకు దూరమైన ఈ కులాలకు సామాజిక వెనుకబాటు తనం ఆధారంగా రిజర్వేషన్ వాటా కేటాయించి శాస్త్రియంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలన్నారు. మన రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం మొత్తం 59 దళిత కులాల జనాభా 63 లక్షలు కాగా అందులో మాల, మాదిగ కాకుండా మిగిలిన 57 ఉపకులాల వాస్తవ జనాభా సుమారు 30 లక్షలవరకు ఉంటుందని, గతంలో జరిగిన జనాభా జనాభా లెక్కల్లో ఉపకులాల వారిగా కాకుండా కేవలం ఎస్సీలుగా మాత్రమే లక్షలాది మంది ఉపకులాలను లెక్కించ్చారని వివరించారు. అనంతరం కులగనన చేపట్టి ఎవరి వాటా వారికి దక్కేలా కృషి చేయాలన్నారు. గత ఎన్నికల్లో ఎస్సీ ఉపకులాల పోరాటా న్ని ఆనాటి పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మాల, మాదిగలతో పాటు ఎస్సీ ఉపకులాలకు కూడా మూడు ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తే మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ ప్రసంగంలో మాల మాదిగల కు కార్పొరేషన్ లను ప్రకటించి ఉపకులాల కార్పొరేషన్ ను విస్మరించడం ఎవరి కుట్రనో తేల్చలన్నారు. ఇప్పటికైనా ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి నిధులు కేటా యించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ సజావుగా అమలు చేసేందు కు, విధివిధానాలు ఖరారు చేసేందుకు వెంటనే రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్ర మంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు నీరగొండ బుచ్చన్న, గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాజేష్, ఎంప్లాయిస్ యూనియన్ గోసంగి సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, ముఖ్య సలహాదారుడు గంధం బుద్దిరాజ్, మోచి శంకర్. చిందు, ప్రసాద్, నరేష్ సదుల, రమణ, గంగాధర్, మాజీ సర్పంచ్ పత్రి సురేష్, అరుణ్, గంగయ్య, సుదర్శన్, నరేష్ కొండపల్లి, ఏం. శ్రీనివాస్, వీరేశం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చిక్లీ గ్రామ యువకుడు మృతి..





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం చిక్లీ గ్రామ యువకుడు రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందాడు. చిక్లీ గ్రామస్తులు, కుటింబికులు, తెలిపిన వివరాల ప్రకారం...చిక్లీ గ్రామానికి చెందిన వంశీ అనే యువకుడు, నిజామాబాద్ లోని ఒక హొటల్ లో పని చేస్తుండేవాడు. మృతుడు వంశీకి జ్వరం వచ్చి, హొటల్ పనికి వెళ్లక, తన స్వగ్రామ చిక్లీలో ఉంటున్నాడు. మృతుని స్నేహితులు అతనితో కలిసి మంగళవారం నిజామాబాద్ వెల్లి అక్కడే రాత్రికి గడిపి, బుధవారం ఉదయం స్నేహితుల కారులో చిక్లీ గ్రామానికి తిరిగి వస్తుండగా, శ్రీనగర్ వద్ద బురుదలో దిగబడి రోడ్డుప్రక్కన లారీ ఆగిఉండడంతో దానిని గమనించక, కారుతో డికొట్టారు. వంశీ, తన స్నేహితుడు సంఘటన స్థలంలో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న నిజామాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి వెల్లి కారునడుపుతూ కారులోనే ఇరుకున్న నిజామాబాద్ దుబ్బకు చెందిన ఆకాష్ యువకునికి కాలువిరగడముతో కారులోనే ఇరుకున్నాడు. అకాష్ ను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆగిఉన్నలారిని వెంటనే తొలగించి నట్లుయితే ఇంతగోరం జరిగేదికాదని స్థానికులు తెలిపారు.

# రుద్రూర్ మండల పీఆర్టియూ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం రుద్రూర్ మండల కేంద్రంలోని మండల సముదాయ కార్యాలయంలో పీఆర్టీయూ ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. రుద్రూర్ మండల పీఆర్టీయూ టి.ఎస్.అధ్యక్షులు గా వై.విఠల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా యం.డి.దస్తగిర్, అసోసియేట్ అధ్యక్షులుగా వి.వీరేశం, మహిళ ఉపాధ్యక్షురాలుగా జి.శిరీష కార్యదర్శి పి.రాములు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నాయకులు ఇళ్తేపు శంకర్, ఎంబెల్లి శంకర్ లు నూతన కార్యవర్గానికి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయ్, ఖైరాన్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు చదువు.. క్రీడలు అంతే ముఖ్యం



ప్రధానోపాధ్యాయులు కమ్మనపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

విద్యార్తులకు చదువు ఎంతముఖ్యమో క్రీడలు అంతేముఖ్యమని, ప్రధానోపాధ్యాయులు కమ్మనపల్లి సత్యనారాయణ అన్నారు. జాతీయక్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకొని, గత వారం రోజులగా మాక్లూర్ మండల మానిక్ బండార్ జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాలలో, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఆటలపోటీలముగిపు సందర్భముగా విద్యార్థులనుద్దేశించి, పాఠశాల ప్రధానోపద్యాయుములు మాట్లాడుతూ చదువుతో పాటు, క్రీడలు చాలాముఖ్యమని, క్రీడలవలన దేహద్రాడుణ్యంతో పాటు ఆరోగ్యాంగా యుంటారని అన్నారు. దీనితో ఏకాగ్రత పెరిగి, చదువులో చురుకుదనం పేరుగుతుందని అన్నారు. కార్యక్రమములో కమ్మనపల్లి సత్యనారాయణ తోపాటు, పాఠశాల ఉపధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుడు బైరు కృష్ణ అనారోగ్యంతో మృతి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



నాగులవంచ గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు బైరు కృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ,మండల నాయకులు తోటకూరి వెంకట నరసయ్య, ముని కుంట్ల సుబ్బారావు ,ఆలస్యం రవి, ఎరదేశి గోపాలరావు, బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి, టిఆర్ఎస్ నాయకులు సిల్వేరు సైదులు తదితరులు పాల్గొని మృత దేహనికి పూలమాలవేసి నివాళులర్పించారు .వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

# రవీందర్ గౌడ్ మాపై విమర్శలు మానుకో



తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ ప్రజలకు అవినీతి లేని సుపరిపాలన అందిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ బుధవారం రోజున మీడియా సమావేశంలో తెలిపారు. గత ప్రభుత్వ హాయంలోనే, మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ చైర్మన్ గా ఉన్నప్పుడే డిసెంబర్ 2020 లోనే పెంచిన పన్నులను ప్రస్తుతం మున్సిపల్ అధికారులు వసూలు చేస్తున్నారన్నారు. చైర్మన్ పదవి లేనంత మాత్రాన మాపై ఇంత అక్కసు ఎందుకని ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ధర్నాల పేరిట ప్రజలను పక్కదారి మీరు నిజంగా ప్రజల పక్షాన నిలబడే నాయకులైతే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సవాల్ మీ ఫంక్షన్ హాల్ పన్నులు కాలేజీ స్కూల్ కు సంబంధించిన పనులు నేటికీ మీరు ఎఫ్డిఎల్ ప్రాంతంలో కాలేజీని నిర్మించారని, గతంలో తూప్రాన్ పట్టణంలో కొత్తగా నిర్మాణాలు చేపట్టే వారి దగ్గర పర్మిషన్ల పేరుట అధికంగా డబ్బులు అప్పట్లో రవీందర్ గౌడ్ చైర్మన్ గా ఉన్న సమయంలో మున్సిపల్ పరిధిలోని ఎవరైనా కొత్తగా ఇండ్లు కట్టుకొని కట్టుకోవాలి అనుకున్న వారికి కొలతల పేరు చెప్పి, వ్యక్తిగత ఏజెంట్ల ద్వారా అధిక పన్నులు వసూలు చేశారన్నారు. తూప్రాన్ లో అడ్డగోలుగా ఎక్కడపడితే అక్కడ అవినీతిమయంతో పన్నుల వసూలు రవీందర్ గౌడ్ హాయంలోనే జరిగిందని, అవినీతి పాలనగా ముద్రపడిందని ఘాటు విమర్శలు చేశారు. తూప్రాన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, జనంలో మాకు వచ్చే మంచి పేరును చూసి తట్టుకోలేక పోతున్నారన్నారు. మాపై విమర్శలు మానుకో మానుకో రవీందర్ అంటూ హెచ్చరించారు. మీరు చైర్మన్ గా ఉన్న సమయంలో మీపై అవిశ్వాసం పెట్టిన రోజు మీ సొంత పడాలపల్లి గ్రామంలోనే నీపై వ్యతిరేకతతో నీ పాలనకు చమర గీతం పాడామని, పటాకులు కాల్చారన్నారు. ప్రజలకు సేవ చేయాలనుకుంటే బయట అనేక రకాల సేవలు చేసుకోవచ్చును. లేకపోతే ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా కౌన్సిలింగ్ కౌన్సిల్ సీట్ లో కూర్చుని ప్రజా సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించు, మేము మీ ప్రశ్నలకు సమాధానం ఇస్తామన్నారు. మేము మీలాగా దోచుకోలేదన్నారు. మేము గత కౌన్సిల్ సమావేశంలో పెరిగిన పన్నులను తగ్గిస్తామని, తగ్గించేలా చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సమావేశం తీర్మానించిన విషయం మీకు తెలియదని ఎద్దేవా చేశారు. మేము కూడా ప్రజల తరఫున కొట్లాడుతామని ప్రజల పక్షాన ఉంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు రాముని గారి శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి , రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి, రఘుపతి, లక్ష్మీబాయి నర్సోజి, బానోతు రాజు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం నరసింహులు, మామిండ్ల శ్రీనివాస్, నాగులు, నాగరాజుగౌడ్, బజారు విశ్వరాజ్, దుర్గం నాగేష్, సిద్ధిరాములు గౌడ్, సర్గల నర్సింగరావు, ఉమర్, అనిల్, సాయి యూత్ నాయకులు గౌతమ్ గౌడ్, గుర్రం రాములు, నర్సింగరావు, స్వామి, నర్సింలు, పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు మేము సిద్ధం



ఖజానా ఖాళీ చేసిన మున్సిపల్ మాజీ చైర్మన్

తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ భగవాన్ రెడ్డి హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం రోజున వైస్ ఛైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ భగవాన్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్తా, విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ అల్లపురం భగవాన్ రెడ్డి , శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తూప్రాన్ పట్టణ అధ్యక్షులు రవీందర్ గుప్తా , మాట్లాడుతూ మున్సిపల్ లోని భువన్ యాప్ ద్వారా కొలతలు చేసి పన్నులు వసూలు చేస్తారన్నారు. 16 వార్డుల్లో ఎక్కడ అభివృద్ధి చేశారో మీరు బహిరంగ చర్చకు వచ్చి వివరించాలని హెచ్చరించారు. మీకు అనుకూలమైన కొన్ని వార్డులకి మాత్రమే అభివృద్ధిని పరిమితం చేశారని విమర్శించారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు మంజూరు చేయని బడ్జెట్, ప్రభుత్వం చివరి సమయంలో ఆగా మేఘాల మీద 25 కోట్లకు తూప్రాన్ మున్సిపాలిటీ మంజూరు చేస్తున్నట్లు ప్రొసీడింగ్స్ ఇచ్చారు, కానీ మున్సిపల్ ఖజానాలో ఎలాంటి డబ్బులు జమ కాలేదని, మున్సిపాలిటీ లో ఖజానా ఖాళీ చేసిన ఘనత మాజీ మున్సిపల్ చైర్మన్ గా రవీందర్ గౌడ్ కే చెందుతుందన్నారు. ప్రజల అవసరం మేరకే పరిపాలన చేస్తామన్నారు. 2 ఆగస్టు 2018 న తూప్రాన్ నూతన మున్సిపల్ గా ఏర్పడిన తర్వాత 2020 - 21 సంవత్సరం వరకు మూడేళ్లు మాత్రమే మున్సిపల్ లో పన్నులకు మినహాయింపు గత ప్రభుత్వం ఇచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. మున్సిపల్‌లో 25 కోట్ల రూపాయలను ఎవరు తీసుకోలేదని, అభివృద్ధి నోచుకోని కొన్ని వార్డులలో అభివృద్ధి పనులను కొనసాగించే విధంగా 16 కోట్లతో తయారుచేసిన మున్సిపల్ కమిషనర్ వద్ద నివేదిక ఉందన్నారు. నేను వార్డు సభ్యులుగా ఉన్నప్పుడు మీ ఫంక్షన్ హాల్ కు పర్మిషన్ ఇచ్చామన్నారు. కానీ ఇప్పటివరకు 22 సంవత్సరాలు నుండి మున్సిపల్ ఆఫీస్‌లో ఎలాంటి పన్నులు మీరు చెల్లించలేదని వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ విమర్శించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశాలకు రాకుండా, విషయం తెలుసుకోకుండా ధర్నాల పేరిట బురదజల్లే ప్రయత్నం చేస్తున్న మీరు సమావేశాలకు హాజరు కావాలన్నారు. గతంలో మీరు చేసిన అభివృద్ధి మీకు అనుకూలమైన వార్డులకే పరిమితం చేశారని మిగతా వార్డులను కౌన్సిలర్లను పట్టించుకున్న పాపన్న పోలేదని, మిగత కౌన్సిలర్లు ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు కాదా అని కౌన్సిలర్ భగవాన్ రెడ్డి , శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి , తూప్రాన్ పట్టణ అధ్యక్షులు రవీందర్ గుప్తా మీడియా ద్వారా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రామునిగారి శ్రీశైలంగౌడ్, పల్లెర్ల రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి, బానోతు రాజు, భగవాన్ రెడ్డి, నర్సోజి, రఘుపతి, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి తిమ్మాపురం నరసింహులు, యూత్ నాయకులు గౌతమ్ గౌడ్, బొల్లు నాగులు, దుర్గం నాగేష్, నాగరాజ్ గౌడ్, విశ్వరాజ్, నర్సింలు, ఏర్పుల సాయి, నర్సింగరావు, స్వామి, ఉమర్ అనిల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
29-08-2024
4

## పోచారం కృషితో క్రీడలకు పెద్దపీట మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ శాసనసభ్యులు మాజీ తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషితో బాన్సువాడ నియోజకవర్గంలో క్రీడలకు సమచితస్థానం కల్పించడం జరుగుతుందని బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అన్నారు. బాన్సువాడ పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కబడ్డీ టోర్నమెంట్ లను ఆయన ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉన్నత పాఠశాలల స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. క్రీడాకారుల కోసం బాన్సువాడ పట్టణంలో మినీ స్టేడియం కూడా ఏర్పాటుచేసి శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి క్రీడాభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. విద్యతో పాటు క్రీడలు ఉంటేనే అన్ని రకాలుగా విద్యార్థులు అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.క్రీడలకు తమవంతు పూర్తి సహకారం అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి కృష్ణారెడ్డి ఏజాజ్, నార్ల రవీందర్ ,అలిమొద్దీన్ బాబా,హకీమ్ ,రఫీక్,అమెర్, కాశీరాం, మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ రావు,వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్ ,అనిల్ శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ప్రజలకు సుపరిపాలన అందిస్తాం

### మానుకో రవీందర్ గౌడ్ మాపై విమర్శలు మానుకో

### తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఘాటు విమర్శలు



టైమ్స్ ఆఫ్ వార్త - తూప్రాన్

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ ప్రజలకు అవినీతి లేని సుపరిపాలన అందిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ బుధవారం రోజున మీడియా సమావేశంలో తెలిపారు.గత ప్రభుత్వ హాయంలోనే,మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ చైర్మన్‌గా ఉన్నప్పుడే డిసెంబర్ 2020 లోనే పెంచిన పన్నులను ప్రస్తుతం మున్సిపల్ అధికారులు వసూలు చేస్తున్నారన్నారు.చైర్మన్ పదవి లేనంత మాత్రాన మాపై ఇంత అక్కసు ఎందుకని ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ధర్నాల పేరిట ప్రజలను పక్కదారి మీరు నిజంగా ప్రజల పక్షాన నిలబడే నాయకులైతే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సవాల్ మీ ఫంక్షన్ హాల్ పన్నులు కాలేజీ స్కూల్ కు సంబంధించిన పనులు నేటికీ మీరు ఎఫ్టిఎల్ ప్రాంతంలో కాలేజీని నిర్మించారని, గతంలో తూప్రాన్ పట్టణంలో కొత్తగా నిర్మాణాలు చేపట్టే వారి దగ్గర పర్మిషన్ల పేరుట అధికంగా డబ్బులు అప్పట్లో రవీందర్ గౌడ్ చైర్మన్ గా ఉన్న సమయంలో మున్సిపల్ పరిధిలోని ఎవరైనా కొత్తగా ఇండ్లు కట్టుకొని కట్టుకోవాలి అనుకున్న వారికి కొలతల పేరు చెప్పి,వ్యక్తిగత ఏజెంట్ల ద్వారా అధిక పన్నులు వసూలు చేశారన్నారు.తూప్రాన్ లో అడ్డగోలుగా ఎక్కడపడితే అక్కడ అవినీతిమయంతో పన్నుల వసూలు రవీందర్ గౌడ్ హాయంలోనే జరిగిందని,అవినీతి పాలనగా ముద్రపడిందని ఘాటు విమర్శలు చేశారు. తూప్రాన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, జనంలో మాకు వచ్చే మంచి పేరును చూసి తట్టుకోలేక పోతున్నారన్నారు. మాపై విమర్శలు మానుకో మానుకో రవీందర్ అంటూ హెచ్చరించారు.మీరు చైర్మన్ గా ఉన్న సమయంలో మీపై అవిశ్వాసం పెట్టిన రోజు మీ సొంత పడాలపల్లి గ్రామంలోనే నీపై వ్యతిరేకతతో నీ పాలనకు చమర గీతం పాడామని, పటాకులు కాల్చారన్నారు.ప్రజలకు సేవ చేయాలనుకుంటే బయట అనేక రకాల సేవలు చేసుకోవచ్చును.లేకపోతే ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా కౌన్సిలింగ్ కౌన్సిల్ సీట్ లో కూర్చుని ప్రజా సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించు,మేము మీ ప్రశ్నలకు సమాధానం ఇస్తామన్నారు.మేము మీలాగా దోచుకోలేదన్నారు.మేము గత కౌన్సిల్ సమావేశంలో పెరిగిన పన్నులను తగ్గిస్తామని,తగ్గించేలా చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సమావేశం తీర్మానించిన విషయం మీకు తెలియదని ఎద్దేవా చేశారు. మేము కూడా ప్రజల తరపున కొట్లాడుతామని ప్రజల పక్షాన ఉంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,కౌన్సిలర్లు రాముని గారి శ్రీశైలం గౌడ్,జిన్నా భగవాన్ రెడ్డి , రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి, రఘుపతి,లక్ష్మీబాయి నర్సోజి,బానోతు రాజు,కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం నరసింహులు, మామిండ్ల శ్రీనివాస్, నాగులు, నాగరాజుగౌడ్,బజారు విశ్వరాజ్, దుర్గం నాగేష్, సిద్ధిరాములు గౌడ్,సర్గల నర్సింగరావు,ఉమర్,అనిల్,సాయి యూత్ నాయకులు గౌతమ్ గౌడ్,గుర్రం రాములు,నర్సింగరావు,స్వామి, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు సర్వే సక్రమంగా చేయాలి



### బిఎల్ఓ లను ఆదేశించిన తహసిల్దార్ బి.సంధ్యారాణి

టైమ్స్ ఆఫ్ వార్త- చంద్రుగొండ

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్ల లిస్టులో తప్పులు లేకుండా డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని తహశీల్దార్ బి సంధ్యారాణి బిఎల్ఓ లను ఆదేశించారు. బుధవారం రెవిన్యూ కార్యాలయంలో బిఎల్ఓల తో తహశీల్దార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి బూత్ లెవెల్ అధికారులు వెళ్లి ఓటర్ల లిస్టులో తప్పులు తడాఖా లేకుండా నమోదు చేయాలన్నారు. అలాగే ఒకే కుటుంబానికి సంబంధించిన ఓట్లు ఒకే వార్డులో వచ్చేలా సవరణలు చేయాలన్నారు. ప్రతి ఓటర్ కార్డులో ఆధార్ కార్డులో ఉన్న విధంగా పేర్లు, వయస్సు, ఇంటి చిరునామా తప్పులు లేకుండా సవరణ చేయాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేసి ఓటర్ల జాబితా ను సరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎక్కే అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, బూత్ లెవల్ అధికారులు, పాల్గొన్నారు.

## వర్క్ బోర్డు భూములపై ఎంపీ కి వినతి

### డీకే అరుణకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

వర్క్ బోర్డ్ భూముల విషయమై తూప్రాన్ మండలానికి చెందిన మెదక్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో తూప్రాన్ పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు సాయిబాబా గౌడ్, బిజెపి ఓబిసి రాష్ట్ర మోర్చా నెంబర్ ఠాగూర్ లక్ష్మణ్ సింగ్, సత్యములు మంగళవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు వర్క్ బోర్డ్ మెంబర్ డీకే అరుణ ను కలిసి రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మాట్లాడుతూ. పేద ప్రజల భూములను ఆక్రమించుకున్న వర్క్ బోర్డ్ కమిటీ మెంబర్ అయినందుకు మాకు న్యాయం కావాలంటూ ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు చెందిన వివిధ జిల్లాల నుండి నా వద్దకు ప్రజలు రావడం జరుగుతుందన్నారు. కమిటీ మెంబర్లతో ఈ విషయమై చర్చించడం జరుగుతుందన్నారు. మేము కూడా న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు ఆమె.అలాగే పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో 79 ఎకరాలు పేద ప్రజలకు చెందిన ఈ భూములు ఆక్రమించిందన్నారు. ఈ భూములను వర్క్ బోర్డు నుండి పేద ప్రజలకు చిందే విధంగా చర్యలు తీసుకోవడం భారతీయ జనతా పార్టీ గొప్పతనం అన్నారు. నేడు హైదరాబాద్ లోని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ను కలిసి తూప్రాన్ పట్టణంలో 79 ఎకరాలలో 600 మంది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయారని ఆ భూములను పేద ప్రజలకు అప్పగించి అందుకు మా వంతు కృషి చేస్తున్నామని ఆయన మీడియాకు తెలిపారు.

## న్యాయం గెలిచింది..ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చింది

### బిఆర్ఎస్ యువజన నాయకులు వాంకుడోతు రాజు నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం




సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ రాష్ట్ర మహిళ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడం చాలా హర్షనీయం, అని న్యాయం గెలిచింది ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు అయిందని బిఆర్ఎస్ మండల యువజన నాయకులు రాజు నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర వహించిన మహిళ నాయకురాలు ఒక ఎంపీగా, ఎమ్మెల్సీగా, సేవలందించిన కవిత తెలంగాణ రాష్ట్రంలో మహిళ అభివృద్ధికి, హక్కుల కోసం కృషి నాయకురాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన సేవలు అందించాలి

### శంకర్‌పల్లిలో డా.లలిత సంతాన సాఫల్య కేంద్రం ఆసుపత్రిని

### ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

పేదలు, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ లలిత ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ముందుగా ప్రేమగా పలకరించి, అనంతరం వారి సమస్యలను తెలుసుకొని సేవలందించాలని సూచించారు. వైద్యో నారాయణి హరి అంటారని, కనిపించే డాక్టర్లే దేవుళ్ళతో సమానమని పేర్కొన్నారు. డాక్టర్ లలిత మాట్లాడుతూ సంతానం లేని దంపతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న సంతాన సాఫల్య కేంద్రాన్ని పట్టణ ప్రజల కొరకు ప్రారంభించామన్నారు. సంతానం లేని దంపతులకు అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న మొట్టమొదటి ఆసుపత్రిని పట్టణంలో నెలకొల్పామన్నారు. హార్మోన్ల పరీక్షలు, అత్యాధునిక ఆండ్రాలజీ ల్యాబ్, ఎండోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, (ఐయుఐ) ఇంట్రా యూట రైన్ఇన్ సెమినేషన్, ఐవిఎఫ్ ఈటి (ఇన్ విట్రో ఫర్టిలైజేషన్ ఎంబ్రయో ట్రాన్స్ ఫర్), ఐసి ఎస్ఐ (ఇంట్రా సైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజక్షన్), అండాలను నిల్వ చేయడం, అండ దానం వంటి సేవలను మా ఆసుపత్రి అందిస్తుందని తెలియజేశారు. ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ లలిత శ్రీనివాసులు ఎమ్మెల్యే యాదయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే యాదయ్య డాక్టర్ లలిత శ్రీనివాస్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ జెడ్పీటిసి గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సంతోష్ రాథోడ్, చంద్రమౌళి, కమల మధు, సవిత చిరంజీవి, చెన్న నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ రెండవ వార్డ్‌లో ఉచితంగా మొక్కల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ మున్సిపాలిటీలోని సెకండ్ వార్డులో పచ్చదనం మహోత్సవంలో భాగంగా బుధవారం ఇంటింటికి మొక్కల పంపిణీ చేసిన బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నీళ్లు పోసి సంరక్షించి పెద్దగా పెంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మోతిలాల్, కాంగ్రెస్ నాయకులు ఉప్పరి లింగం, కార్యకర్తలు, తదితరులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## కవితకు బెయిల్ బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కు తోనే

### కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



కేటీఆర్, హరీష్ రావు బిజెపి నేతల చుట్టూ తిరిగి కవితకు బెయిల్ తెప్పించు కున్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఆరోపించారు లిబిజెపి ,బీఆర్ఎస్ కుమ్మక్కు వల్లే ఇది సాధ్యమైందన్నారు ఈ బెయిల్ తో బిజెపిలో టిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలైందని దీన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు అధికార పార్టీ కాంగ్రెస్ , సీఎం రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకే బిజెపి, బీఆర్ఎస్ ఒకటవుతున్నాయని ఆయన మండిపడ్డారు.

## రామారావు గౌడ్‌కు శ్రద్ధాంజలి



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

టిడిపి కార్యకర్త మంద రామారావు గౌడ్ కు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్న గ్రామ పెద్దలు.

## బిఅరెస్ యువజన విభాగం

## ప్రధాన కార్యదర్శిగా గుంజరి హరీష్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల బిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా గుంజరి హరీష్ నియామకం అయ్యారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శిగా నియామకం చేస్తూ బుధవారం బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భం గా బిఆర్ఎస్ మండల యువజన విభాగం నూతన ప్రధాన కార్యదర్శిగా నియా మకం అయిన గుంజరి హరీష్ మాట్లాడుతూ... మండలంలో బిఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేస్తూ,యువ తను చైతన్య పరుస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.తాజా మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో యువతకు అధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు.ప్రతిపక్షంలో ఉండి అవినీతిపై పోరాడుతామని గ్రామ గ్రామాన యువజన విభాగం కమిటీలను నియా మకం చేస్తామని అన్నారు.తనను బిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసిన పార్టీ అధిష్టానానికి మరియు మండల యువజన విభాగం అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ లకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న

## పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గజం శ్రవణ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పుట్టపాక చెందిన గజం నరసింహ మాధవి దంపతుల కుమారుడు. శరత్ చంద్ర. స్వాతి. దంపతుల వివాహం, ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గజం శ్రవణ్ కుమార్ , ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ఐ శ్రీనివాసులు. చెరుకు మురళి.టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆడెపు సురేష్. రమేష్ , రాజు.కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
29-08-2024




# త్రాగునీటిలో మురికినీరు.. నయాబాధిలో కలుషితమవుతున్న త్రాగునీటి పైపులు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా అధికారులు పనులు చేస్తున్నారని స్థానిక ఎడపల్లి గ్రామప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని నయా బాది ప్రాంతంలో మంచినీటి ట్యాంక్ సమీపన మురికి కాల్వ ఉంది. మురికి కాలువలోనే పైప్ లైన్ ఉంది.ఇది గ్రామపంచాయతీ పైపులైనా లేదా మిషన్ భగీరథ పైప్ స్పష్టంగా అధికారులకు తెలిసి ఉండాలి.. ఏదేమైనప్పటికీ ప్రజలకు సరఫరా అయ్యే నీళ్ల పైపులు పగిలిపోయి స్వచ్ఛమైన నీళ్లు రాకపోవడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారమని స్థానికులు గ్రామపంచాయతీ అధికారుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎడపల్లిలోని పాత గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలకు కొద్ది సమీపంలో ఓగల్లీలో వారం రోజుల నుండి కుళాయిల ద్వారా మంచి నీళ్లు రాకపోవడంతో స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదే కాలనీ వాసులు సింగిల్ ఫేజ్ మోటర్ ఉండడం వల్ల కాలనీ మహిళా వాసులు తాగేందుకు నీళ్లు పట్టుకుంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బట్టలు కూడా అక్కడే ఉతుక్కోవలసిన అవసరం దాపురించిందని మహిళలు మండిపడుతున్నారు. వారం రోజుల నుండి ఈ కాలాని వాసులకు 6,7, వార్డులలో తాగునీరు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల, గ్రామపంచాయతీ పైప్ లైన్ల, లేదా మిషన్ భగీరథ పైప్ లైన్ల పగిలిపోయి నీరు వృధాగా పోతుంది. మిషన్ భగీరథ ద్వారా రోజువారిగా సరఫరా అయ్యే మంచినీరు రావడంలేదని అధికారుల పనితీరుపై మండిపడుతున్నారు.ఇటు గ్రామపంచాయతీ అధికారులు అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కార్యాలయాకే పరిమితమవుతున్నారే తప్ప ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని ఉద్దేశమే లేదని మహిళలు వాపోతున్నారు. కనీసం పర్యవేక్షణ లేకపోవడం వల్ల గ్రామపంచాయతీ సిబ్బంది ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని మహిళలు తెలిపారు. నయాబాధి ప్రాంతంలోని మంచినీటి ట్యాంక్ సమీపాన మురికి కాలువలో ఉన్న పైపు పగిలిపోయింది. నీరు వృధాగా పోతుంది.రాకపోకలు జరిపే స్థానిక ప్రజలు చూసి అధికారులకు విన్నపాలు చేసినప్పటికీ లీకేజ్ అవుతున్న పైపులను మరమ్మతులు చేపట్టడం లేదని కాలనీవాసులు మండిపడుతున్నారు.వర్షాకాలం దృష్ట్యా అతి భయంకరమైన వ్యాధులు డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రజలకు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు వార్డుల వారీగా, అధికారులు పర్యవేక్షణ జరిపి లీకేజ్ అయిన పైపులకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎడపల్లి గ్రామ మహిళలు యువకులు, తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

# జూనియర్ మెన్ హాకీ నేషనల్స్‌కు జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులకు ఎంపికైన వారిలో మనోజ్, సుజన్, నితిన్










టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు జాతీయస్థాయి జూనియర్ మెన్ హాకీ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. తెలంగాణ హాకీ ఆదేశాల మేరకు ఈనెల 28వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరగబోయే జాతీయస్థాయి జూనియర్ మెన్ హాకీ కోచింగ్ క్యాంపునకు మన జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు అగ్గు మనోజ్, రాసబోయిన సృజన్, బానోత్ నితిన్ ఈ ముగ్గురు క్రీడాకారులు ఎంపిక అయ్యారని నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ తెలిపారు. వీరి ఎంపిక పట్ల నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించే ఈ ముగ్గురు క్రీడాకారులు నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ (బంగారు బాబు) కు, తెలంగాణ హాకీ ప్రధాన కార్యదర్శి భీమ్ సింగ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పింజ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ టీ. విద్య సాగర్ రెడ్డి, రిటైర్డు హాకీ కోచ్ హర్షవర్ధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజు, సంయుక్త కార్యదర్శులు ఎం. డి. జావిద్, ఎం. డి. ఆరిఫ్, చిన్నయ్య, ఈసీ మెంబర్స్, సీనియర్ హాకీ క్రీడాకారులు, నాగేష్, సంతోష్ ఠాకూర్, సుధీర్, కత్తి శీను, నవనీత్, జిమ్మి రవి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# ధర్మారంలో డబుల్ బెడ్రూం ఇండ్లలో గృహప్రవేశాలు

## సంతోషం వ్యక్తం చేస్తున్న 30మంది పేదలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పేదలకు ఇంటి కల నెరవేరిన వేళ ఆచిన్న గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తున్నాయి. గ్రామం పంచాయతీగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు గ్రామం విస్తరించకపోగా గ్రామంలోని జనాభా పెరిగింది.గ్రామం విస్తరించే అవకాశం లేకపోవడంతో ఉన్న ఇంట్లోనే కుటుంబాలు నెట్టుకొచ్చాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచినంతలోనే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేకత గ్రామ పొలిమేరలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతిలో పంచి ఇచ్చారు.గ్రామంలోని ఇండ్లు లేని 30 కుటుంబాలు బుధవారం కొత్తగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. దీనితో గ్రామంలో ఆనందాలు వ్యక్తం అయ్యాయి.తమ జీవితకాల స్వప్న నెరవేరిందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు ఇరుకైన గదిలో ఉన్న తాము డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లడంతో ఆనంద వ్యక్తం చేశారు. తమ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సహకారానికి కీలక పాత్ర పోషించిన మాజీ సర్పంచులు సున్నం నరసయ్య, గౌండ్ల సావిత్రిలో ప్రధాన కారణమని అన్నారు.సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ ఇళ్లలో ఎమ్మెల్యే ఫోటోను అలంకరించుకున్నారు.

# అనర్హులకు ఇండ్లు కేటాయించారని తహసీల్దార్ కు పిర్యాదు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని దర్మారం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపుపై పలువురు గ్రామస్తులు బుదవారం తహసీల్దార్ దన్వాల్ కు పిర్యాదు చేశారు. గ్రామంలో అనర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించి అర్హులైన వారికి ఇవ్వలేదని ఈవిషయంలో విచారణ జరిపాలని కోరుతూ పిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేయాల్సివుండగా నిబంధనలకు విరుద్ధంగా ఎక పక్షంగా అబ్దిదారులను ఎంపిక చేశారని వారు పిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు ఎంపిక చేసిన లబ్దిదారులలో దాదాపు ఎనిమిది మంది డబుల్ బెడ్ రూంలు పొందడానికి అనర్హులని,అయినా వారికి ఇండ్లు కేటాయించారని, ఇండ్లు లేని వారికి ఇండ్లు కేటాయించలేదని వారు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో గోవురి లక్ష్మి,హేమలత, బీమయ్య,బుమయ్య,లక్ష్మినర్సయ్య,ఉన్నారు.

# సైబర్ నేరాలు, హెల్మెట్ ధారణపై, అవగాహన కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం సాటాపూర్ గేట్లో యువకులకు నిజామాబాద్ సిపి కల్మేశ్వర్ ఆదేశాల మేరకు ఎడపల్లి పోలీస్ శాఖ హెడ్ కానిస్టేబుల్ ఇలియాస్ ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలు హెల్మెట్ ధారణపై యువ కులకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముఖ్యంగా యువత ఫోన్లలో వచ్చే లింక్స్ ను గుర్తు తెలియని నెంబర్ నుంచి వచ్చినట్లయితే క్లిక్ చేయవద్దని సెల్ ఫోన్లో ఓటీపీ నెంబర్లు నాలుగు గాని,ఆరు గాని, నంబర్లు మాత్రమే అంకెలు ఉంటాయని అంతకుమించి నెంబర్లు ఉంటే అది ఫేక్ అని గుర్తించాలని ఓటీపీ నెంబర్లు గుర్తు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని మొబైల్ ఫోన్లను ఎవరికి ఇవ్వవద్దని ఈ సందర్భంగా అన్నారు. దీంతోపాటు ఈమధ్య రోడ్డు ప్రమాదాలు అధికంగా ఉంటున్నాయని వాటిలో హెల్మెట్ లేకనే ప్రాణాలు కోల్పోయిన వారు అధికమని కాబట్టి హెల్మెట్ ధారణ తప్పనిసరి అని ఒకవేళ హెల్మెట్ లేకుండా బైక్ నడిపినట్లయితే చట్టపరమైన శిక్షలు ఉంటాయని ఆర్టీఓకు ఫైన్ కట్టిన తర్వాత ఐదు రోజుల వరకు ద్విచక్ర వాహనాల బయటకు వదలబడవని ద్విచక్ర వాహనదారులు గుర్తు పెట్టుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి పోలీస్ కానిస్టేబుల్,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు జాగరూకతతో ఉండాలి

## మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రతినిధి కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యార్థినులు, మహిళలు తమ హక్కుల పరిరక్షణ కోసం జాగరూకతతో మెలగాలని మహిళా శిశు సంక్షేమ సాధికారత కేంద్రం ప్రత్యేక ప్రతినిధి కవిత అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన మహిళా సాధికారత పై జరిగిన సమావేశంలో కవిత మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో మహిళలు, విద్యార్థినులు తమ పట్ల సమాజంలో జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ కోసం అప్రమత్తతతో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు తమ విద్య పై శ్రద్ధ వహిస్తూ ఉన్నత చదువులు చదవాలని అన్నారు. సమాజంలో తమ స్నేహితులను, మహిళలను చైతన్య వంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాము తమ పరిరక్షణ కోసం పాటుపడుతూ, ఇతరులను సైతం చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా బాలిక శిశు సంరక్షణ, మహిళా సంరక్షణ, బాల్యవివాహాలను అరికట్టడం వంటి అంశాలలో విద్యార్థులు చైతన్యవంతంగా ఉండాలని అన్నారు. అలాగే తమ ఆత్మ పరిరక్షణ కోసం ఎదిరించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, తమకు కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళల పై విద్యార్థినులు పై జరుగుతున్న లైంగిక వేధింపులు దాడులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న న్యాయ సాధికారతను, పోలీసు వ్యవస్థను, మహిళా సాధికారతను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా చదువుపై శ్రద్ధ వహిస్తూ సమాజంలో ఉన్న రుగ్మతలను అరికట్టడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ఎక్కడ తాము తప్పు చేయకుండా ఉండాలని సూచించారు.సమావేశంలో ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు నరసయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన కుర్నాపల్లి రోడ్డు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి నుండి కూర్నపల్లి గ్రామం వరకు వెళ్లే ప్రధాన తార్ రోడ్డుపై ఎడపల్లి గ్రామ సమీపంలోని రోడ్డుపై గుంతలు పడడంతో, ప్రమాదాలకు నిలయంగా మారింది.ఈ రహదారి వెంట ఎడపల్లి రైతులు, తమపంట పొలాలకు వెళ్లాలంటే ఇదే మార్గం, అలాగే కుర్నాపల్లి మంగళ్ పహాడ్ గ్రామస్తులు కూడా ఈదారి వెంట నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు ఇబ్బందికరంగా మారింది. రోడ్డు పక్కనే పొలం యజమాని రోజు తన పంట పొలాల్లో ఉన్న నీరును వదిలి పెట్టడం వల్ల రోడంతా పగిలిపోయింది.గుంతలు ఏర్పడ్డాయి, అందుకే ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.రోడ్ల భవనాల శాఖ అధికారులు ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించిన అనంతరం రహదారిపై గుంతలను మరమ్మతులు చేపట్టాలని, ఎడపల్లి మంగళ్ పాడ్, కుర్నపల్లి,గ్రామాల యువకులు మహిళలు సంబంధిత అధికారులను కోరుతున్నారు..

# కనీస వేతనాలు అమలు చేయాలని

# 30న ఛలో ఎస్‌పిడి ఆఫీస్‌ను జయప్రదం చేయండి

## ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్లకు బేసిక్ పే అమలు కోసం, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే చలో ఎస్.పీ.డీ , (హైదరాబాద్) కార్యాలయం పిలుపును జయప్రదం చేయాలని మోపాల్ కేజీబీవీ వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వంట పాత్రలు ఇతర సామాగ్రిని సరిపడా కొత్తవి అందించాలన్నారు. డ్యూటీచార్ట్ అమలు చేసి, పనిభారం తగ్గించాలన్నారు. కంప్యూటర్ ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం లకు నైట్ డ్యూటీలు తగ్గించాలన్నారు. నాన్ టీచింగ్ సిబ్బందికి బదిలీలు చేపట్టాలన్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పై డిమాండ్ల సాధన కోసం ఈనెల 30న యూనియన్ ఆధ్వర్యంలో చలో ఎస్.పి.డి (హైదరాబాద్) ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లు ఈ పిలుపును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది సుమలత, లక్ష్మి, పుష్పలత, ప్రేమ, వాసుకి, సంతోషి, సుజాత, సరోజ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, కనీస వేతనాలు చెల్లించాలని సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు.జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు బుధవారం సిఐటియు లో చేరారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ,కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు అర్ధాకలి తో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వేతనాల విషయమై సదరు కాంట్రాక్టర్ ను సంప్రదిస్తే, ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడం వలన కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని చెప్పడం జరిగిందన్నారు. రోగులకు సేవ చేసే కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వలన వారి పిల్లలను చదివించుకోలేని పరిస్థితి లేకుండా పోయ ందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వివిధ కళాశాలలో సీట్లు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు,కళాశాలలో చేర్పించడం కోసం డబ్బులు లేక ఇంటి వద్దనే ఉండిపోవడం జరిగిందన్నారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు శ్రేయస్సు కోసం ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని,పెండింగ్లో ఉన్న కార్మికుల ఆరు నెలల వేతనాలు చెల్లించుటకు తగిన చర్య తీసుకోవాలని కోరారు.అనంతరం ఆసుపత్రి నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షురాలిగా వి.పార్వతి,కార్యదర్శిగా దాసరి రమేష్,ఉపాధ్యక్షురాలుగా ఎల్ కనక లక్ష్మి, సహాయ కార్యదర్శిగా ఏ జానకి,కోశాధికారిగా ఎం శేఖర్,సభ్యులుగా కే సాయికుమార్,ఎండి అన్వర్,డి శ్రీకాంత్,ఏ నాగమణి,బి విజయ,తిరుమల,యు సరితలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-08-2024



## దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మే 19,2024లో జరిగిన దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష పడినట్లు రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేతనపల్లి ఎక్స్ రోడ్ వద్ద సూర రాయల్లింగు ఇంట్లో చోరీ జరుగగా, బాధితుని ఫిర్యాదు మేరకు ప్రస్తుత ఎస్ఐ జి రాజశేఖర్ నిందితుడు మంచిర్యాలకు చెందిన నదీమ్ అన్సారి అదుపులోకి తీసుకొని, కేస్ ఫైల్ చేసి, చార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో కోర్టు కానిస్టేబుల్ డి శ్రీనివాస్ కోర్టుకు సాక్ష్యాలను ప్రవేశపెట్టగా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షాహీన్ సుల్తానా కేసును వాదించారు. బుధవారం మంచిర్యాల ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సి సంపత్ సాక్ష్యులను విచారించి, కేసు పూర్వాపరాలు పరిశీలించి, నేరం రుజువు కావడంతో నిందితుడు నదీమ్ అన్సారీకి 9 నెలలు సాదారణ జైలు శిక్ష విధిస్తూ, తీర్పును వెల్లడించినట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలి

**సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి**

**మినిమం టైం స్కేల్ అమలు చేయాలి**

**సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కే. రాజు**

**ఎస్ఎస్ఏ జిల్లా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష, మహా ర్యాలీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమగ్ర శిక్ష ఉద్యోగుల విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని నిజామాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఏ. రాజు అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఎన్టీఆర్ చౌరస్తా లోని ధర్నాకు సుమారుగా 500 మంది ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ సీఎం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13/09/2023న టిపిసిసి అధ్యక్షుని హెూదాలో హన్మకొండలో పాల్గొని సమగ్ర శిక్షా ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల (30) రోజులలో రెగ్యులర్ చేస్తామని, బేసిక్ పే (మినిమం టైం స్కేల్) అమలు చేస్తామని, మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా నవంబర్ 18/2023న మీడియా ముఖంగా, ట్విట్టర్ ముఖంగా సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తాము అని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అందరిని గత 9 నెలల్లో అనేక సార్లు కలిసి న్యాయం చెయ్యాలని వినతి పత్రాలు ఇచ్చామన్నారు.అయినప్పటికీ ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికే 169 మంది ఉద్యోగులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారని ఐనా ప్రభుత్వం చిల్లి గవ్వ ఇవ్వకుండా మరణంలో కూడా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 61 సంవత్సరాలు నిండిన వారిని నిర్దాక్ష్యాన్యంగా 100 పైన ఉద్యోగులను తొలగించడమే కాకుండా రిటైర్మెంట్ బెనిఫిట్ కూడా ఇవ్వలేదన్నారు. కావున దశల వారీగా పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి సమగ్ర శిక్షా ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేసే వరకు పోరాటం చేస్తామని సమస్యల పరిష్కారం కొరకు సమ్మెకు సిద్ధంగా ఉన్నామని తెలుపుతున్నాం అన్నారు. ఈ సందర్భంగా తప్పనిసరిగా అమలు చేయవలసిన డిమాండ్ లను ప్రస్తావించారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, తక్షణమే బేసిక్ పే (మినిమం టైం స్కేల్)అమలు చేయాలని, ఆరోగ్య బీమా కొరకు 10లక్షలు, జీవిత బీమా కొరకు 10 లక్షలు, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ 10 లక్షల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కే. రాజు, నాయకులు అశ్రాఫ్ అలీ, అంబాదాస్ రావు, రాజన్న, నగేష్ గౌడ్, ప్రకాష్, విజయ్, శివానంద్, రాజు, యూసఫ్ ఆలీ, పవిత్రన్, అప్సర్, నవీన్, గంగమణి, స్వప్న, రాణి, కవిత పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ సమావేశాలకు గుర్తింపు పత్రం ఎందుకు

**సేఫ్టీ, ఇతర సమావేశాలకు అవసరం లేదా.?**

**సిఐటియు నాయకులు వెంకటస్వామి, రాజేందర్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో సేఫ్టీ, ఇతర సమావేశాలకు లేని గుర్తింపు పత్రం స్ట్రక్చర్ సమావేశాలకు ఎందుకని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఏఐటీయూసీ నాయకులను ప్రశ్నించారు. కార్మిక సమస్యలపై పోరాటంలో భాగంగా యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో పలు కార్మికుల సమస్యలపై వర్క్ షాప్ ఇంజనీర్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ ,గతంలో టిబిజికేఎస్ కు 2 సంవత్సరాల గుర్తింపు ఉన్నదని, కాల పరిమితి ముగిసిన ఎన్నికలు నిర్వహించడం లేదని, కోర్టుకు వెళ్లి మరి పోరాటం చేసి, ఎన్నికలు నిర్వహించడంలో సఫలమైన ఏఐటీయూసీ నాయకులకు గుర్తింపు పత్రం ఎందుకు ఇవ్వడం లేదో యాజమాన్యం కార్మికులకు చెప్పాలని అప్పటివరకు అన్ని యూనియన్లను సమానంగా యాజమాన్యం నిర్వహించే అన్ని సమావేశాలకు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల గుర్తింపుతో అసలు ఏఐటీయూసీ కి గుర్తింపు పత్రం ఎందుకు రావడం లేదో కార్మికులకు తెలియజేయాలని, గుర్తింపు పత్రం రాకపోయినా ఏ విధంగా సేఫ్టీ తో పాటు ఇతర సమావేశాలకు ఏఐటీయూసీ నాయకులు ఏ విధంగా హాజరవుతున్నారో కార్మికులకు తెలిపారన్నారు. గెలిచాక గుర్తింపు కాలపరిమితి పెంపు కోసం పట్టుదలకు పోయి, కాలపరిమితి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసి, గుర్తింపు పత్రం తీసుకోకపోవడం వల్లనే, నేడు కార్మికులకు అలవెన్సుపై ఐటి మాఫీ ఒప్పందం అమలు కావడం లేదని ఆరోపించారు. అదేవిధంగా కార్మికుల సొంతింటి కల నెరవేరక పోవడం, మస్టర్లు నిండిన కార్మికులు రెగ్యులరైజ్ కాకపోవడం, సీఎంపిఎఫ్ చిట్టీలు ఇవ్వకపోవడం, చివరకు దిగిపోయిన కార్మికులకు రావాల్సిన రివైజ్డ్ పెన్షన్, గ్రాట్యూటీ సైతం రాకుంటే పట్టించుకోకపోవడం వంటి సమస్యలు అనేకం పేరుకుపోతున్న, పట్టించుకోకుండా, వారి పైరవీలు వారు చేసుకుంటూ పోతున్న తీరును కార్మికులు గ్రహించాలని సూచించారు. టీబీజీకేఎస్ మద్దతుతో గెలిచి, ఒంటరిగా పోటీ చేసి, మద్యం, డబ్బులు పంచకుండా, నిజాయితీగా 3వ స్థానంలో ఉన్న సిఐటియు ను విమర్శించడం ఏ విధంగా సరైనదో ఏఐటీయూసీ నాయకులకే తెలియాలన్నారు. ఏ కార్మిక సంఘమైన వారు చేసే పలు ఆందోళనలకు, కార్మికులు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి, పోరాటాలకు ముద్దు తెలపాలన్నారు. రానురాను భవిష్యత్తులో కొత్త గనులు రాకుండా ప్రస్తుతం ఉన్న బొగ్గు గనుల జీవితకాలం అయిపోతే, భవిష్యత్తు అగమ్యగోచరంగా మారే అవకాశం ఉన్నందున, ఇప్పటినుండి కష్టపడి పని చేసుకుంటూ, సింగరేణిని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ పిట్ కార్యదర్శి బేతి భరత్, సీనియర్ నాయకులు అలవల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలతో భవిష్యత్తు నాశనం

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**గంజాయి నిర్మూలన, అవగాహన కోసమే**

**ప్రహరీ క్లబ్**

**బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, మాదకద్రవ్యాలు సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు ఆకర్షితులై, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ సూచించారు. యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులకు బుధవారం గంజాయి, మాదక ద్రవ్యాల వాడుకం, వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్, ఐజి, ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ పర్యవేక్షణలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ నార్కటిక్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి తదితర మాదకద్రవ్యాల పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, చెడు వ్యసనాలకు యువత ఆకర్షితులు కాకుండా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ, తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా శ్రద్ధగా చదువుకొని, మంచి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మిన, పీల్చిన తమ దృష్టికి తేవాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సూచించారు. గంజాయి మహమ్మారి నిర్మూలనకు అందరూ తమవంతుగా కృషి చేయాలని కోరారు. గంజాయి నిర్మూలన, అవగాహన కోసమే విద్యార్థులతో కూడిన యాంటీ డ్రగ్స్ కమిటీ(ప్రహరీ క్లబ్)లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులు గంజాయి, మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై, సమాజం పై వాటి ప్రభావం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం కొరకే తెలంగాణ నార్కొటిక్ బ్యూరో ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, స్థానిక పోలీస్ అధికారి సభ్యులుగా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యాసంస్థలలో ప్రహరీ క్లబ్బులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రహరీ క్లబ్ లోని సభ్యులు గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండి, మిగిలిన పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడమే ప్రహరీ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం, వాటి వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాండూరు సిఐ కుమారస్వామి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఎస్ఐ కిరణ్ కుమార్, విద్యా భారతి పాఠశాల కరస్పాండెంట్ శరత్ కుమార్, ఆయా పాఠశాలల పాఠశాల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విహెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని పులిమడుగు గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్పిఎస్) 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ హాజరై, మిఠాయిలు పంచి పెట్టి, సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ఆగస్టు 28, 2007న సామాజిక ఉద్యమాల నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగుల హక్కుల పోరాట సమితిని స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. అప్పటినుంచి మొదలుకొని నేటి వరకు వికలాంగుల హక్కుల కోసం రాజీలేని పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలోని వికలాంగులకు 4 వేల రూపాయలు పెన్షన్ తీసుకుంటున్నారంటే విహెచ్పిఎస్ సాధించిన విజయమని తెలిపారు. రాష్ట్రంలో 6 వేల పెన్షన్ కోసం భవిష్యత్తులో మరొక ఉద్యమానికి వికలాంగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు ఇందూరి రమేష్, నాయకులు బండోజు నరేష్, బానోతు రాజు, అజ్మీర రవి, ధరావత్ రాందాస్, దాసు మల్లేష్, నరేష్, సురేష్, ధరావత్ సుశీల, బానోతు అఖిల పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందుతున్న పోలీసులు

**ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రజలకు మరింత చేరువైయ్యిందకు పట్టణ పోలీసులు చేస్తున్న పలు కార్యక్రమాలు ప్రజల అభిమానం పొందడం తో పాటు వారి మన్ననలు పొందుతున్నారు. ప్రజలకు పలు అంశాలు, చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి, ఆసుపత్రికి తరలించడం, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా కల్వర్టు లకు రేడియం స్టిక్కర్ల అంటించడం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల ప్రశంసలు, మన్ననలు పొందుతున్నారు. బుధవారం పట్టణ పోలీస్ గస్తీ వాహన సిబ్బంది, పట్టణ ఏఎస్ఐ భగవత్, హెూం గార్డు దాసరి శ్రావణ్ కుమార్ లు పట్టణంలోని కమ్యూనిటి హాల్, ఇతర కల్వర్టులకు రాత్రిపూట ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టిక్కర్లతో సూచికలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రేడియం స్టిక్కర్ల సూచికల ఏర్పాటుతో రాత్రిపూట వాహనాల లైట్ల వెలుతురుకు రేడియం స్టిక్కర్లు మరింత ప్రకాశం అవుతాయని, దీంతో ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చునని తెలిపారు. గతంలో రాత్రిపూట సరైన సూచికలు లేక ప్రమాదలు జరిగి, పలువురు గాయాల పాలు కావడంతో పాటు కొంతమంది మృతి చెందడం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సీట్ బెల్ట్, హెల్మెట్లు వాడాలని, అతివేగంగా వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ గస్తీ వాహన సిబ్బంది పట్టణ ఏఎస్ఐ భగవత్, హెూం గార్డు దాసరి శ్రావణ్ కుమార్ లను పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పలువురు అభినందించారు.

# డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**-విద్యా వైద్యం మౌలిక వసతుల కల్పన మొదటి ప్రాధాన్యం**



**-అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మండల ప్రధాన కూడలి నుండి లంకల వాగు వరకు రూపాయలు 3.20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే సైడ్ డ్రైనేజీ పనులకు అశ్వరావుపేట శాసనసభ్యులు నారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన ప్రభుత్వం ఎన్నికల సమయంలో హడావిడిగా అంచనాల తయారుచేసి పంపడం జరిగిందని పనులు మాత్రం జరగలేదని తెలిపారు. పల్లె నిద్ర సమయంలో ఎంతోమంది మహిళలు తనను కలిసిన సందర్భంలో డ్రైనేజీ సమస్యను విన్నవించారని దానిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ మరియు అధికారుల సమన్వయంతో చంద్రుగొండకు డ్రైనేజీ ఏర్పాటుకు ప్రయత్నం చేయటం జరిగిందని అది ఈరోజు కార్యరూపం దాల్చిందని తెలిపారు. అదేవిధంగా చంద్రుగొండ ప్రభుత్వాసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చి దానిని కూడా నేను ప్రారంభిస్తానని తెలిపారు.పాఠశాలలో వసతుల కొరకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగింది. చంద్రుగొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై అధికారుల సమన్వయంతో పనులు చేపట్టడం జరుగుతుంది తెలిపారు.అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడకుండా నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమన్నారు. అదేవిధంగా ఎస్సీ కాలనీ నుండి స్మశాన వాటికకు రోడ్డు మార్గం సరిగా లేనందున వారి విజ్ఞప్తి మేరకు రోడ్డు సౌకర్యం కొరకు హామీ ఇచ్చారు.అదేవిధంగా బస్టాండ్ నందు సౌచాలయాలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండల వ్యాప్తంగా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి వివిధ పార్టీ నాయకులు తీసుకురావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఈఈ వి వెంకటేశ్వరరావు, డిఈఐ నాగేశ్వరరావు, ఏ.ఈ లకన్ నాయక్, ఎంపీడీవో బయ్యారపు అశోక్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి, తుమ్మలపల్లి సురేష్, మాలోత్ బోజ్యా నాయక్, ఏడుకొండలు, నల్లమోతు రమణ, అన్వర్, ఇమ్రాన్, శ్రీను, ఫజల్ బక్షి, సంకా శంకర్, టిడిపి నాయకులు వారాధి సత్యనారాయణ, కొదుమూరి సత్య నారాయణ, విజయలక్ష్మి, బిజెపి నాయకులు గూగులోత్ శీను, మరకాల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
29-08-2024


## ప్రభుత్వ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ప్రజలకు వైద్యం సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ సూచించారు. బుధవారం ఆయన జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో వంద శాతం గర్భవతులను నమోదు చేయాలని, వంద శాతం పిల్లలకు టీకాలు ఇప్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. వాతావరణ మార్పులతో కీటక జనత వ్యాధులు, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు రాకుండా ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సహకారంతో గ్రామాలలో దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమలు కుట్టకుండా, దోమలు పెరగకుండా ఇండ్లలో ఇంటి పరిసరాలలో నీటి నిలువ లేకుండా చేయాలని, ప్రతివారం డ్రై డే పాటించాలని, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డెంగ్యూ పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయరాదని సూచించారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కొరకు శాంపిల్స్ ను టీ హబ్ కు పంపాలన్నారు. వైద్యాధికారి రోజువారిగా సిబ్బందితో సమీక్ష నిర్వహించి, సూపర్వైజర్లకు ఉప కేంద్రాల పర్యవేక్షణ కోసం కేటాయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, బెల్లంపల్లి వైద్యాధికారి, తాండూర్ వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ, వైద్య సిబ్బంది సాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలో మండల రైతులు..




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రైతాంగానికి రెండు లక్షలు కావాలని ఖమ్మం కలెక్టరేట్ వద్ద అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా లో నాగులంచ గ్రామీణ బ్యాంకు పరిధిలోని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వేతనాల సమస్యను పరిష్కరించకుంటే సమ్మె తథ్యం

## సింగరేణి అధికారులకు సమ్మె నోటీసు అందజేత

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాల సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సమ్మె తథ్యమని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ మేరకు సింగరేణి అధికారులకు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల పరిస్థితులు మరి అధ్వానంగా ఉన్నాయని, కనీసం డ్రైవర్లకు రావాల్సిన వేతనాలనే కార్మికులు పొందలేని దుస్థితి సింగరేణిలో నెలకొందని, ఇది బహిరంగ రహస్యమే అని ఆరోపించారు. కానీ ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం కన్వేయన్స్ డ్రైవర్లకు సైతం సీఎంపిఎఫ్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయగా, సీఎంపిఎఫ్ కటింగ్ చేస్తున్నందున డ్రైవర్లకు ఇచ్చే వేతనాన్ని సైతం తగ్గిస్తామంటూ కన్వేయన్స్ వాహనాల యజమానులు కార్మికులను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. వచ్చేవే అరకొర వేతనాలు కాగా, అది తగ్గిస్తే కుటుంబాలను ఎలా పోషించుకోవాలంటూ కన్వేయన్స్ డ్రైవర్లు లబోదిబో అంటున్నారని తెలిపారు. కానీ యజమానులు మాత్రం ఎంత వేతనం ఇస్తే అంతకు మాత్రమే పని చేస్తే చెయ్యి, లేకుంటే విధులకు రావద్దు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారుహని ఆరోపించారు. దీంతో చేసేది ఏమీ లేక, ఏమి చేయాలో తెలియక గందరగోళంలో సింగరేణి కాంట్రాక్టు కన్వేయన్స్ డ్రైవర్లు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ బిల్లు నుండే సింగరేణి అధికారులు కాంటాక్ట్ కార్మికుని వేతనాలను చెల్లిస్తే, కార్మికులకు ఇలాంటి ఇబ్బందులు ఏమి ఉండవని, సింగరేణి నేరుగా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లిస్తే, దాదాపుగా 50 లక్షలకు పైగా ప్రతినెల మిగులుతుందని తెలిపారు. సింగరేణి అధికారులు కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ చూపించాలని కోరారు. లేని పక్షంలో సెప్టెంబర్ 11 తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వేయన్స్ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ ఎన్నికల్లో గెలిపిస్తే బస్తిని మరింత అభివృద్ధి చేస్తా

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి

### చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చిట్టి రెడ్డి శ్రీరెడ్డి తెలిపారు. ఇటీవల వెల్ఫేర్ కమిటీ కాలపరిమితి ముగియడంతో నూతన కమిటీ ఎన్నుకునేందుకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో అధ్యక్ష పదవి పై పోటీ చేసే అభ్యర్థుల పేర్లు శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలో ని కమిటీ హాల్లో నమోదు చేసుకోవాలని ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం కమిటీ హాల్ లో ఉన్న కె.వి.రాజు, గంగుల రాజిరెడ్డిల వద్దకు శ్రీధర్ రెడ్డి పెద్ద ఎత్తున బస్తిలోని ఇంటి ఓనర్లతో కలసి వెళ్లి తన పేరును నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల కు అందుబాటులో ఉండే తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే తన ఆలోచన విధానాలతో బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పార్టీలకతీతంగా ఇతర ప్రజాప్రతినిధులతో తనకున్న సాన్నిహిత్యం బస్తీ అభివృద్ధికి తోడ్పాటు అవుతుందన్నారు. గతంలో పోటీ చేసి ఓడినా నిరుత్సాహ పడకుండా బస్తీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల అందుబాటులో ఉంటూ అభివృద్ధిలో కీలక పాత్ర వహించిన సందర్భాన్ని బస్తీ వాసులందరు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో తనను ఒక్కసారి అధ్యక్షుడిగా గెలిపించి తన ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధిని బస్తివాసులు, గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బస్తీలోని ఇంటి యజమానులు శ్రీధర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ మార్పును కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి,గంగుల రాజి రెడ్డి, పర్వతాలు యాదవ్,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, బాల నర్సయ్య, దాకురి అక్కి రెడ్డి,తడకల రాజిరెడ్డి, మల్లేష్ యాదవ్, సంపత్ రెడ్డి,వావిళ్ల బుగ్గయ్య,రాజ నర్సింహ రెడ్డి,కర్ల తిరుపతి రెడ్డి,రమేష్ గుప్త, చంద్రయ్య,శ్రీనివాస్ రెడ్డి,వడ్డెర యాదగిరి,రవీందర్ రెడ్డి,వీరన్న,ఇంద్రసేనా రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి,యాదగిరి మేస్త్రి,రొండ్ల మహేందర్ రెడ్డి,స్వామి,శ్రీకాంత్,రాజి రెడ్డి,సాయి బాబా,సోమ నరసయ్య,బాల శౌరి, తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డగించిన మహిళలు

### -డబుల్ బెడ్ రూమ్ సమస్య తీర్చాలంటూ ఎమ్మెల్యే కి వినతి
### -నాణ్యత లోపంతో నిర్మాణం వలన సమస్యలు
### -సమస్య పరిష్కరిస్తానని తెలిపిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ శివారులోని డబుల్ బెడ్ రూమ్ నిర్వాసితులు బుధవారం అభివృద్ధి పనుల ముగించుకుని వెళ్తున్న ఎమ్మెల్యే వాహనాన్ని గిరిజన మహిళలు అడ్డగించారు.ఈ సందర్భంగా వారు డబల్ బెడ్ రూమ్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా డబల్ బెడ్ రూమ్ నాణ్యత లోపంతో నిర్మించడం వల్ల వర్షాకాలంలో స్లాబులు కురవడం గోడలు చెమ్మ రావడం ద్వారా కరెంటు షాక్ రావటం జరుగుతుందని అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ కాలనీలో రహదారి సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల గుంటలలో నీరు చేరి దోమలు వల్ల అంటు వ్యాధులు వస్తున్నాయని అదేవిధంగా కొన్ని డబుల్ బెడ్ రూములు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని తమ ప్రాణాలు అరిచేతులో పెట్టుకొని డబుల్ బెడ్ రూమ్ లో నివసించడం జరుగుతుందని తెలిపారు.కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వల్ల స్లాబులు పెచ్చులు ఊడటం గోడల పగుళ్లు రావడం జరుగుతుందని తెలిపారు. స్పందించిన వారి సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన పిఆర్టియుటి మేడ్చల్ జిల్లా నూతన కమిటీ



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పి ఆర్ టి యు టి ఎస్ మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ గౌతమ్ పిట్రోని బుధవారం కలిశారు. జిల్లా సంఘం నూతన అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి,కూకట్ పల్లి మండల అధ్యక్షులు వెంకట్ నేతృత్వంలో జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు జె.నరేందర్ గౌడ్ మల్లికార్జున రావు, మహిళా అసోసియేట్ అధ్యక్షులు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు: జెపిర్ విట్టల్, చెన్నయ్య, శ్రీనివాస్ బాబు, జి.రఘునాథ్ రెడ్డి, వెంకటయ్య, మహిళా ఉపాధ్యక్షులు చైతన్య, కార్యదర్శులు, పి. రవీందర్ రెడ్డి, ఆకుల సత్యం, వి. వెంకట్ రెడ్డి, అనంత్ రెడ్డి, టి. ప్రదీప్ సింగ్, మహిళా కార్యదర్శి షేక్ నశీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో మాధవ్‌బాగ్ క్లినిక్‌ను ప్రారంభించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని వసంత నగర్, ధర్మారెడ్డి కాలనీ ఫేస్ - 2 నందు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తో కలిసి మాధవ్‌బాగ్ క్లినిక్ ను ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఆయుర్వేదం ఆయుష్షుని కాపాడి వృద్ధి చేసే వైద్యం, ఇది భారత దేశంలో అతి పురాతనకాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం. ఆధునిక వైద్యం వచ్చిన తరువాత ఇది కొంచం వెనకబడినా ప్రస్తుతకాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంది.శస్త్రచికిత్స చేసే కొన్ని వైద్యరీతుల్లో ఆయుర్వేదం ఒకటి. అలాంటి పద్ధతులను అనుసరిస్తూ మాధవ్‌బాగ్ క్లినిక్ గుండె జబ్బులకు చికిత్స చేయడానికి నమ్మదగిన ఎంపికగా స్థిరపడింది - జబ్బుపడిన హృదయాలను నయం చేయడమే కాకుండా వాటిని బలోపేతం చేసే చికిత్సలు అందించడం వారి గొప్పతనం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, కాలనీవాసులు, బిజెపి నాయకులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు...




## బాన్సువాడ లో సంబరాలు జరుపుకున్న బారాసాశ్రేణులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసి జైలు నుండి కవిత బయటకు రావడంతో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో బారాస శ్రేణులు టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు మాజీ వార్డు సభ్యులు మోచి గణేష్, నాయకులు శివ సూరి, గౌస్, మహేష్, సలీం తో పాటు తదితర బారాస నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 29-08-2024


## దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పి.ఎస్.ఆర్, కే.బీ.ఆర్



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్ జన్మదిన సందర్భంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ సందర్భం గా ప్రశాంత్ కుమార్ వారికి పూలమాల, శాలువా తో సన్మానించి పాదాభివందనాలు చేసి ఆశీర్వాదా లు పొందారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ మాజీ సర్పంచ్ రా చప్పా, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూడాలి..

- చేనేత కార్మికుల జీవితాలు ఆర్థికంగా చితికిపోయాయి..
- జిల్లాలో అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ సాగు పై రైతులకు అవగాహనను కల్పించాలి..
- సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లుల పై తనిఖీలు చేపట్టాలి..
- రోడ్ల వెంట మల్టీ లేయర్ మొక్కలు నాటాలి..
- జిల్లాలో రెండు కొత్తగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలి.
- మెదక్ ఎంపీ రఘు నందన్ రావు.


టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి




ప్రజల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్దిదారులకు అందేలా అధికారులు చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట ఇంటిగ్రెటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్కాం ప్లెక్స్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధిపై కో ఆర్డినేషన్ మరియు మానిటరింగ్ (దిశ) సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజాపయోగార్దం అమలుచేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని అన్నారు. యం.జి.యన్.ఆర్. ఈ.జి. యస్ పథకం ద్వారా సిద్దిపేట జిల్లాలో 80 నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు పూర్తవ్వగా, చివరి దశలో ఉన్న నిర్మాణ పనులను సెప్టెంబర్ 19 కల్లా పూర్తి చేసి ప్రారంబోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన ప్రతి చోట ఆపథకం పేరు, నిధులు తదితర వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయించాలన్నారు. డిఆర్డిఓ ద్వారా కూలీ పనులు చేసే వారితో కేటాయించిన పనులు పూర్తిగా చేయించడంతో పాటు వారికి రూ.300 ల పూర్తి కూలీని చెల్లించాలన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 12.50 లక్షల మొక్కలను నాటగా అందులో 92 శాతం మొక్కలు బ్రతి కాయని, అవసరమైన చోట మరిన్ని మొక్కలు నాటే ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలుపగా, గత 10 సంవత్సరా లుగా నాటిన మొక్కల వివరాలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో టిఫిన్ సెంటర్ లు, టీ స్టాల్స్ మొదలైనచోట్ల ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా ఉంటుందని, మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంపై చేపట్టిన వివరాలు అడిగి తెలుసుకో వడంతో పాటు ప్రత్యామ్నాయ చర్యలలో సహకారాన్ని అంది స్తానాని తెలిపారు. ప్లాస్టిక్ వేస్ట్ మ్యానేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మున్సిపాలిటిలలో ఇప్పటి వరకు సేకరి ంచిన ప్లాస్టిక్వ్యార్థాల వివరాల గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీలలో ఇంకుడు గుంతల ఏర్పాటు జరిగేలా పంచాయతీ కార్యదర్శుల ద్వారా పర్యవేక్షించాలని అన్నారు.అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరగకూడదన్నారు.దుబ్బాక నుంచి దుబాయ్ వంటి ప్రాంతాలకు వలసవెళ్లె వాళ్లు చాలా మంది ఉన్నారని, అలాంటి వారికి స్వయం ఉపాధి కల్పన పథకం ద్వారా భవన నిర్మాణ పనులపై శిక్షణను అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్వయం సహాయక సంఘాల ద్వారా స్కూల్ యూనిఫాం కుట్టించే కార్యక్రమం జిల్లాలో విజయవంతం అయిందని అభినందించారు. దాన్యం కొనుగో లు చేసే క్రమంలో తూకం విషయంలో ఇబ్బందులకు తలెత్తకుండా ఐకెపి, స్వయం సహాయక సంఘాలకు స్పష్టమైన అవగాహన కల్పించే శిక్షణ ఇవ్వాలని తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 74 శాతం సీఎంఆర్ పూర్తయిందని, సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లుల పై తనిఖీలు చేపట్టి జరిగిన కొనుగోలు ప్రకారం ధాన్యం వివరాలు తెలుసు చేనేత కార్మికుల జీవితాలు ఆర్థికంగా చితికాయని, నూలు వడికేనేత కార్మికులకు సకాలంలో ప్రభుత్వం అందించే లబ్దిని త్వరగా అందించేలా చూడాలని,జిల్లాలో అవకాడో,హా డ్రాగన్ ఫ్రూట్ సాగు పై రైతులకు అవగాహనను కల్పించిలాభదాయకమైన సాగు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో నిర్మా ణ పనులు పూర్తి చేసుకున్న భవనాలను త్వరగా ప్రారంభిం చేలా చూడాలన్నారు. అన్ని మున్సిపాలిటీలలో పబ్లిక్ టాయిలెట్‌లను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. యం.ఎల్.సి యాదవ్ రెడ్డి మాట్లాడుతూ... మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ వైర్ల కింద పెద్దగా పెరిగే మొక్కలు కాకుండా తక్కువ ఎత్తులో పెరిగే మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని, కోతులు ఊర్లలోకి రాకుండా అడవుల్లో పండ్ల మొక్కలను పెంచాలన్నారు. సదరం క్యాంప్ నిర్వహణ గురించి సమాచారం ప్రజలకు చేరేలాహోటాంటాం నిర్వహిం చాలని, అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్కే నిర్మాణ పనులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనుచౌదరి,స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్,అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ప్రేరణ ,తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి ప్రధాన కార్యదర్శి యాదగిరి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి యాదగిరి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న – బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు. ఫతేనగర్ డివిజన్ జింకలవాడ నందు యాదగిరి నూతన గృహప్రవేశ వేడుకలో వారి ఆహ్వానం మేరకు శ్రీ సత్యనారాయణ స్వామి పూజలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొ న్నారు. యాదగిరి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమానికి విచ్చేసినటువంటి పలువురిని ఆత్మీయంగా పలకరించారు, ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ బిజెపి నాయకులు సతీష్ గౌడ్, చంద్రారెడ్డి, నాగేష్,శ్రీనివాస్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# లోకోస్ ఈఎంటి లను వినియోగించుకోవాలి

## సెర్ప్-డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:



స్వయం సహాయక బృందాలలో జరిగే లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహించుటకు గాను ప్రభుత్వం లోకోస్ యాప్ ను (లోకమంతా) దేశమంతటా ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే తెలంగాణలో మొట్టమొదటిసారిగా ప్రయోగాత్మకంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, వేలేరు మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఆన్లైన్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వర్ధన్నపేట సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య తెలిపారు. బుధవారం మండలంలోని ఉ ప్పరపల్లిలో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లోకోస్ ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివో అధ్యక్ష కార్యదర్శులు, వివోఏలు ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రేన్నర్స్ (ఈఎంటిలు) కోరిన సమాచార సంఘాల బ్యాంక్ పాస్ పుస్తకాలు, లేదా బ్యాంకు స్టేట్మెంట్, లావాదేవీల పుస్తకాలన్నీ అందుబాటులో ఉంచి, వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు. ఈనెల 31 వరకు నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అన్ని గ్రామాల గ్రామైక్య సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆన్లైన్ నమోదు కార్యక్రమంలో ఓరుగల్లు మహా సమైక్య ఇఎంటి (ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రేన్నర్స్) నరేంద్ర చారి భాస్కర్ సదానందం వివో అధ్యక్షులు దాడి భవాని కట్ట రజిత సంధ్య వివో సహాయకురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

## అధికారిని బెదిరించిన ఇరువురి పై కేసు నమోదు సబ్ ఇన్‌స్పెక్టర్ గంజి స్వప్న

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ

చంద్రుగొండ మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావును ఖమ్మం జిల్లాకు చెందిన అభిషేక్,అప్పారావులు బెదిరించడం జరిగిందని ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ గంజి స్వప్న తెలిపారు.

## మరోమారు ఔదార్యం చాటిన పోలీస్ గస్తీ వాహన సిబ్బంది

### ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ పోలీస్ గస్తీ వాహన సిబ్బంది రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, మరోమారు తమ ఔదార్యాన్ని చాటారు. బుధవారం మండలంలోని సారంగపల్లి గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని, జరిగిన ప్రమాదంలో వాహనదారులు గాయాల పాలయ్యారు. తక్షణమే అక్కడి చేరుకున్న పట్టణ పోలీస్ గస్తీ వాహనంలోని ఏఎస్ఐ భగవత్, హోంగార్డ్ దాసరి శ్రావణ్ కుమార్ లు 108 అంబులెన్స్ కు సమాచారం అందించి, గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి, అంబులెన్స్ రాకకు ఆలస్యం అవుతుందని గమనించి, పోలీస్ గస్తీ వాహనంలోనే కొంత దూరం తీసుకొచ్చి, అక్కడ నుండి 108 అంబులెన్స్ సహాయంతో వారిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారి సంబంధీకులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా పోలీస్ గస్తీ వాహన సిబ్బందిని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పలువురు అభినందించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పాల్వాయి స్రవంతి



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పుట్టపాక చెందిన గజం నరసింహ మాధవి దంపతుల కుమారుడు. శరత్ చంద్ర. స్వాతి. దంపతుల వివాహం, ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాల్వాయి స్రవంతి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆడెపు సురేష్ . గజం శ్రవణ్. కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు గొడుగులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

వర్షాకాలం విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి వీలుగా బుధవారం పట్టణంలోని విద్యానగర్ లోని ఎంపిఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ, ముందుగా ఈ కార్యక్రమానికి సహకరించిన పిలమరి సదానందం కి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఎవరు చెడు మార్గంలో వెళ్ళవద్దని సూచించారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని, ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉంటూ, నిస్సహాయులకు చేయుత అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, సభ్యులు ఎండి జావిద్ పాషా, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, సభ్యులు షారుక్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్న విశ్రాంత ఉపాధ్యాయుడు పిచ్చుక హనుమన్లు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



తన స్వంత ఇంటి ఆవరణలో 300 మొక్కలు పెంచి వాటిని సంరక్షణ చేసినందుకు, గత 50 సంవత్సరాలుగా తాను బోధించిన ప్రతి పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటించి సంరక్షిం చేలా చేసినందుకుగాను గురు స్వామి పిచ్చుక హన్మాండ్లు (రిటైర్డ్ ఉపాధ్యాయులు) ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అభినందించి సత్కరించారు. ఆయనకు అవార్డు రావడం పట్ల అభిమానులు, శిష్యులు, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
29-08-2024




# ప్రజల నాడి పట్టని ప్రభుత్వ వైద్య అధికారులు?

- ప్రభుత్వ దవాఖానాల్లో పేదవారికి అందని ద్రాక్షగా వైద్యం
- నామ మాత్రముగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులు
- వేదిస్తున్న మందులు కొరత
- అందుబాటులో లేని అన్ని రకాల సేవలు
- తుతు మంత్రంగా వైద్యం-ప్రతిరోజు ఆస్పత్రికి పోటెత్తుతున్న రోగులు.
- ప్రభుత్వ వైద్యం మీద నమ్మకం కోల్పోతున్న పేద ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఆరోగ్యమే మహాభాగ్యం ఒకప్పుడు సామెత, అనారోగ్యమే కాసుల పంట ఇప్పటి ప్రవేట్ వైద్యం తీరు,రాష్ట్రం లోని ప్రతి పౌరుడికి విద్య వైద్యం ఉచితంగా అందించినప్పుడు ఆరోగ్య వంతమైన సమాజం ద్వారా ఆ రాష్టం అభివృద్ధి చెందుతుందన్నది జగమెరిగిన సత్యం కానీ నేటి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి పేదలకు ఉచితముగా అందించే వైద్యంకు నిధుల కొరతతో పాటు వైద్యుల కొరత వేదిస్తుంది ఫలితముగా పేదల ఆరోగ్య భద్రత గాలికొదిలేసినట్టుంది,వైద్యం వ్యాపారముగా మారటంతో ప్రభుత్వ వైద్యులు ప్రవేట్ ప్రాక్టీస్ లో చూపుతున్న ఆసక్తి ప్రభుత్వ రంగంలో చూపటం లేదన్నది వాస్తవం చుట్టు ముట్టే వైరస్ లతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతుంటే కనీస సౌకర్యాలు లేక పేదలు అనారోగ్యం బారినపడుతున్నారు నిధులు, సిబ్బందిని కేటాయించక పోవడం వలన ఆరోగ్యమో రామచంద్ర అంటూ పట్టణాలకు ప్రయాణమౌతున్నారు అన్నింటికీ డోలో అనే చందమున వైద్యం చేస్తుంటే ఆరోగ్యాలు ఎలా మెరుగు పడుతాయని ప్రజలు చర్చించుకొంటున్నారు కాగా ప్రభుత్వ దవఖానాల్లో పేదవాడికి వైద్యం అందని ద్రాక్ష గాని మిగిలిపోతుంది. చాలాసార్లు ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యం అందక పలువురు మృత్యువాత పడిన సంఘటనను అనేకం . ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో వందల్లో రోగులు ప్రభుత్వ వైద్యశాలలకు క్యూ కడుతున్నారు. అలా జ్వరనపడ్డ బాధితులకు ప్రభుత్వ వైద్యులు సరైన వైద్యం అందించడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు బహటముగా వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు హాస్పటల్ సిబ్బంది సరైన వైద్యం అందించడం లేదని రోగులు వాపోతున్నారు. తాము నాలుగు ఐదు రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్నామని ఆస్పత్రికి వెళ్తే కనీసం బిపి చెక్ చేయడం కానీ జ్వర ఎంత ఉందని చెక్ చేయడం కానీ లేకుండా ఏదో తూతూ మంత్రంగా రెండు రకాల టాబ్లెట్లు ఇచ్చి పంపిస్తున్నారని అవి తగ్గకపోవడంతో వారు ప్రవేట్ హాస్పిటల్స్ కు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. గ్రామాల్లో ప్రాథమిక చికిత్స అందించే ఆర్ఎంపీ డాక్టర్లను వైద్యం చేయవద్దని ప్రభుత్వం షరతులు విధించిన నేపథ్యంలో చాలామంది పేద రోగులకు ప్రభుత్వ వైద్యమే శరణంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్య అధికారులు పేద ప్రజలకు సరైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు.

### ప్రతి ఒక్కరికి వైద్యం అందిస్తున్నాము : డాక్టర్ స్రవంతి.

ఇదే విషయంపై ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ స్రవంతిని వివరణ కోరగా ప్రస్తుతం రోజుకు 100 నుంచి 150 మంది రోగులు వైద్యం నిమిత్తం హాస్పిటల్ కి వస్తున్నారని, వారందరికీ వైద్యం అందిస్తున్నామని ప్రస్తుతం హాస్పిటల్లో సరిపడా సిబ్బంది కూడా లేరని, కొన్ని రకాల మందులు కూడా అందుబాటులో లేవని తెలిపారు

# స్త్రీని కించపరిచే ప్రతి అహంకారమూ పైశాచికత్వమే

### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లా కొండలరావు

### పిల్లల పెంపకంపై పల్లెప్రపంచం ఆధ్వర్యంలో అవగాహన సభ

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మహిళలను చిన్న చూపు చూసే ప్రతి అహంకారమూ పైశాచికత్వమేనని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మంగళవారం రాత్రి బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో మహిళలపై పైశాచికత్వంకు నిరసనగా పిల్లల పెంపకం పట్ల తల్లిదండ్రులు, సమాజం బాధ్యతపై అవగాహన సభ నిర్వహించారు. శీలం గౌతమి అధ్యక్షత వహించారు. ప్రభుత్వాలు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేవని తల్లిదండ్రులు, కుటుంబం, సమాజం లోని ప్రతి ఒక్కరూ ఆడవారిపై వివక్ష చూపే భావజాలాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని కోరారు. మంచిని అభినందించడం మేకాదు, చెడును ప్రశ్నించడం పిల్లలకు గట్టిగా నేర్పాలన్నారు. ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ బోడేపూడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలకే గాక సమాజంలో అనేక దుర్మార్గాలకు నేరప్రవృత్తి ప్రధాన కారణం అవుతోందని, ఇది పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నేరప్రవృత్తిని అరికట్టేందుకు రాజకీయాలకతీతంగా ఐక్యంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, మాట్లాడుతూ భారత్ లో తప్పు చేసేవారికి రాజకీయ మద్దతు లభించడం కూడా మహిళలపై అఘాయిత్యాలు పెరగడానికి కారణం అవుతుందన్నారు. సిపిఎం నాయకులు కిలారు సురేష్ మాట్లాడుతూ దేశంలో మత విద్వేషం పెంచే ప్రయత్నాలే తప్ప మంచిని పెంచే, దుష్టులను శిక్షించే సంస్కృతి కనుమరుగవుతుండడం మంచిది కాదన్నారు. గ్లోబల్ స్కూల్ టీచర్ దారెల్లి మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలే ప్రయివేటు పోలీసింగ్ ను ఏర్పాటు చేసుకుని స్త్రీలపై అఘాయిత్యాలు అరికట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆదర్శ స్కూల్ టీచర్ తోటకూర నాగదుర్గ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు మత్తు పదార్థాలకు, వ్యసనాలకు బానిసలు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గుత్తా శివశంకర ప్రసాద్ మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా ఈ సమస్యపై పోరాటం చేయాలన్నారు. కొండేటి అప్పారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ సమస్యపై రాజకీయ, కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేస్తే ప్రతి పల్లెలో మంచి భావాలను పెంచడం అసాధ్యం కాదన్నారు. సభలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖబ్జాలకు గురౌతున్న..చెరువులు, కుంటలు, నాలాలు!

(మొదటి పేజీ తరువాయి)..



అక్రమార్కుల చెర నుండి విడిపించాలని కన్నీరు పెడుతున్నాయి.
ప్రతి గ్రామలలో నాటి నైజాం రాజులు ప్రజలకు త్రాగునీటి, సాగునీటి అవసరాల కోసం నిర్మించిన చెరువులు, కుంటల ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. రియాల్టర్లకు ఆయా శాఖల అధికారులు, రాజకీయ నేతలు వత్తాసు పలకడంతో వాటి ఉనికి కోల్పోయే స్థాయికి దిగజారాయి. ఈ పరిస్థితులలో భూగర్భ జలాలను అభివృద్ధి పరిచేందుకు, పట్టణ, గ్రామాల పరిధిలోని వాటర్ బాడీలను పునరుద్ధరింపచేసి, ప్రజల తాగునీరు, అన్నదాతలకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర యువ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గత నాలుగు నెలల క్రితం నడుం కట్టిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా లేఖ ఆర్ ఓ సి నెంబర్. 685 644/2024/హెచ్. తేది. 27/05/2024. ద్వారా రాష్ట్రంలో జోన్లుగా విడదీసి లేక్స్ రీ జనరేషన్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయమని తెలంగాణ ప్రభుత్వం ఆ జిల్లా కలెక్టర్లకు వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు

**ఎన్ఐయుఎం**
ఆధ్వర్యంలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాలకు.

**ఏఎస్సిఐ**
ఆధ్వర్యంలో కరీంనగర్, ఖమ్మం మంచిర్యాల యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపేట జిల్లాలకు గాను.

**బిసిటి**
ఆధ్వర్యంలో సిద్దిపేట సూర్యాపేట, కొమరం భీమ్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాలను.

**ఐఐటి**
ఆధ్వర్యంలో సంగారెడ్డి, కామారెడ్డి మెదక్ జిల్లాలను.
బిట్స్ బిలాని ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలు.

**ఈటిఆర్ఐ**
ఆధ్వర్యంలో నల్లగొండ, నిర్మల్, నిజాంబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వనపర్తి జిల్లాల జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని కుంటలు, చెరువులు, నాలాల సంబంధించిన భూములను గుర్తించేందుకు ఆయా జిల్లాలోని రెవెన్యూ అధికారులు, చిన్న నీటి పారుదల శాఖ అధికారులు, హెచ్ఎండిఏల ఇంజనీర్లు అధికారులు, అయ్యా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఆ శాఖ ఇంజనీర్లు, సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, కను మరుగైపోయిన, సజీవంగా ఉన్న, చెరువులు, కుంటలు, నాలాలను గుర్తించి వరుణ దేవుడు కరుణించినప్పుడు కురిసే వర్షాలతో అన్చేరే నీరు (ఫుల్ ట్యాంక్ లెవెల్) బఫర్ జోన్ లను నిర్ణయించేటమే గాక అట్టి కుంటలు చెరువులు నాలాల భూములు ఏ మేరకు కబ్జాలకు గురయ్యాయన్న నివేది కలను తయారుచేసి జియో స్పాట్ లైట్ ఛాయాచిత్రాల ద్వారా ప్రభుత్వానికి ట్యాగ్ చేయాలని ఆదేశించి నాలుగు నెలలు అవుతుంది. శికం ఎఫ్‌టిఎల్, భంఫర్ జోన్, కాలువలు, ఆక్రమణలకు గురైన భూములు వివరాలు తోపాటు, వెలసిన ప్లాట్ ల వివరాలను జియో ట్యాగ్ చేయాల్సి ఉంటుంది. అంతేగాక గుర్తించిన ప్రతి చెరువు కుంట కాలువల మైక్రో యాక్షన్ ప్లాన్ లను కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి నివేదికలు పంపించాల్సి ఉంటుందని గతంలో ప్రభుత్వం ఆదేశించి నప్పటికి ఇంతవరకు ఆయా జిల్లాలలో ప్రభుత్వం నిర్దేశించిన అధికారులతో జిల్లా సమావేశాలు ఏర్పాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదని పలువురుఅభిప్రాయపడుతున్నారు. అంతేగాక గతంలో ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన తరి భూములను పరిరక్షించేందుకు ఎన్నో నిబంధనలను విధించింది. అయినప్పటికీ రియల్టర్ల మాయాజాలంలో డబ్బులకక్కుర్తి కోసం రెవెన్యూ అధికారులు వ్యవసాయ యోగ్యమైన తరి భూములను సైతం వ్యవసాయ ఇతర భూములుగా మార్చి నాలా ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంతో వేలాది ఎకరాల తరి భూములు ప్లాట్లుగా మారిపోయి దీనస్థితిలో ఉన్నాయి. ఇప్పటికైనా అవినీతి తరి భూములకు నాలా ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే అధికారులను గుర్తించి కఠిన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో వ్యవసాయ యోగ్యమైన తరి భూములు సైతం పడావ భూములుగా మారే అవకాశం ఉందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల పరిధిలో, రెవెన్యూ అధికారులు, హెచ్ఎండిఏ అధికారులు, ఏరా అధికారులు, పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులు రాజకీయ నాయకుల భాగస్వామ్యాలతో ఎరువులు కుంటలు నాలా భూముల తో పాటు మంచిరాయి పోరంబోకు వక్ఫ్ భూములను కబ్జాలు చేయటంతో అలనాటి హైదరాబాద్ వర్షాలు కురిసినప్పుడల్లా మునిగిపోయే స్థాయికి చేరుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ధైర్యం చేసి హైదరాబాద్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ అండ్ అండ్ మానిటరింగ్ తో పాటు విపత్తుల నిర్వహణతోపాటు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ చెరువులు నాళాల కబ్జాలకు అడ్డుగట్టు వేయడమే గాక అక్రమడాలను తొలగించేందుకు హైడ్రా వినూత్న తరహాలో చర్యలు చేపట్టి చరిత్ర సృష్టిస్తుంది. అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తుంది. హైదరా అధికారులు రెవెన్యూ రికార్డులకు ఆధారంగా క్షేత్రస్థాయిలపై ఆక్రమణలను గుర్తించి కొరడా తెలుస్తుంది. ప్రజల ప్రశంసలను పొందుతూ ముందు సాగిపోతుంది. ఈ తరహాలోనే ప్రతి జిల్లాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలు హైదరాబాద్ క్షేత్రస్థాయిలో వెళ్లి రికార్డులను పరిశీలించి చర్యలు చేపట్టితే వందలాది ఎకరాల ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ భూములతో ప్రభుత్వ, ఎండోమెంట్, వేలాది ఎకరాల వక్ఫ్ భూములను పరిరక్షించిన వారవుతారని పర్యావరణ కార్యకర్తలు నాయకులు కోరుతున్నారు.

# మాదిగలకు 12% రిజర్వేషన్ అమలు చేయాలి

### సాధనకై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు

### మైసా ఉపేందర్ మాదిగ

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:



మాదిగలకు దమాషా ప్రకారం 12% రిజర్వేషన్ కాల్పించాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు మైసా ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీ నాయకులు, అన్ని ప్రజా సంఘాల నాయకులు, అన్ని కులసంఘాల నాయకులతో హన్మకొండ జిల్లా కేంద్రంలోని, ఫాతిమా నగర్, బాలవికాస కేంద్రంలో ఆగష్టు 31న అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నాము. అందుకు నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని, రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్య వాలంటీర్‌కు డొనేషన్ అందజేసిన దాతలు

### విద్య చాలా విలువైనది.. మాజీ జెడ్పిటిసి బానోతు కొండ

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందు గత సంవత్సరం బయాలజీ ఉపాధ్యాయులు లేకపోవటం వలన పదవ తరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హైస్కూల్ చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు దాతలు మాజీ జడ్పిటిసి బానోతు కొండ , సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి బానోతు త్రివేణి అనే విద్యా వాలంటీర్నీ పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ బోధించుటకు నియమించారు. బుధవారం బోనకల్ హైస్కూల్ ఆవరణలో దాతలు బానోతు కొండ 5000 రూపాయలు, తెల్లాకుల శ్రీనివాస్ 3 వేల రూపాయలు మొత్తం ఎనిమిదివేల రూపాయలను విద్యా వాలంటీ బానోతు త్రివేణికి అందజేశారు. ఈ సందర్భంగా బోనకల్లు మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ.... విద్య చాలా విలువైనదని విద్యను పూర్తిస్థాయిలో అభ్యసించిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని, పతి విద్యార్థి కష్టపడి చదివి మంచిర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కొండ కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, ఉపాధ్యాయులు నరసింహారావు, మాజీ వార్డ్ నెంబర్ ఉప్పర శ్రీను పాల్గొన్నారు.

# డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిషరణ

(మొదటి పేజీ తరువాయి)..

సచివాలయం ఎదుట మేధావుల సూచన మేరకు రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యంలా బయటపడతా

(మొదటి పేజీ తరువాయి)..

రాత్రి ఒంటి గంట దాకా కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కవిత మాట్లాడుతూనే ఉన్నారని ఆ పార్టీకి చెందిన ఓ కీలక నేత చెప్పారు. బుధవారం మధ్యాహ్నం రౌస్ అవెన్యూ కోర్టు విచారణ నేపథ్యంలో బీఆర్ఎస్ భవన్ నుంచే కవిత వర్చువల్‌గా హాజరయ్యారు. మధ్యాహ్నం 2.40కి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయలుదేరారు. సాయంత్రం 5:45 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ పార్టీ శ్రేణులు కవితకు ఘనంగా స్వాగతం పలికాయి. వేల సంఖ్యలో చేరుకున్న పార్టీ అభిమానులు, కార్యకర్తలు.. 'వాడెవ్వడు వీడెవ్వడు.. కవితక్కకు అడ్డెవ్వడు'... 'కవితక్క కడిగిన ముత్యం'.. 'కవితక్క నిప్పు.. కవితక్క సీఎం' అంటూ నినాదాలు చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కవితకు స్వాగతం పలికారు. భారీ కాన్వాయితో కవిత బంజారాహిల్స్ నివాసానికి బయలుదేరారు. ఈ సందర్భంగా హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారి పక్కన పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చేందుకు ప్రయత్నించగా పోలీసులు వారించారు. కవితకు గజమాల వేసేందుకు కిషన్‌గూడ సమీపంలో కార్యకర్తలు ఏర్పాట్లు చేశారు. కవిత కారు అక్కడ ఆగినా.. ఆమె కారు దిగకపోవడంతో వాహనానికి గుమ్మడికాయతో దిష్టితీసి పంపించి వేశారు. గురువారం ఉదయం తండ్రి కేసీఆర్‌ను కలిసేందుకు కవిత ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లనున్నారు.

# కూల్చివేతలపై తగ్గేదేలే!

(మొదటి పేజీ తరువాయి)..

తరువాత బఫర్‌జోన్లు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తన కుటుంబ సభ్యులకైనా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో నిర్మాణాలున్నట్లు ఎవరైనా ఆధారాలు చూపిస్తే.. వాటిని కూడా కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి హైదరాబాద్‌కే హైడ్రా పరిమితమని, దీనికి పోలీసస్టేషన్ హోదా కూడా కల్పిస్తున్నామని ప్రకటించారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న కొన్ని గ్రామపంచాయతీలు కూడా హైడ్రా పరిధిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరేందుకే హైడ్రాను తెరపైకి తెచ్చారన్న ఆరోపణల్ని సీఎం ఖండించారు. హైడ్రా తొలుత కూల్చిన భవనాలు కాంగ్రెస్ నేత పల్లంరాజుకు చెందినవేనని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు, పార్టీలోకి చేరికలకు ఎలాంటి సంబంధంలేదన్నారు. ఎవరినో భయపెట్టి పార్టీలోకి తీసుకోవాల్సిన అవసరం తమకు లేదని, తమ ప్రభుత్వానికి పూర్తి మెజారిటీ ఉందని అన్నారు. అయితే ఎవరికైనా ప్రభుత్వ విధానాలు నచ్చి పార్టీలోకి వస్తే చేర్చుకుంటామన్నారు. చెరువులను కబ్జా చేసి నిర్మాణాలను చేపట్టినవారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, ఈ విషయంలో మల్లారెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి.. ఇలా ఎవరైనా ఉపేక్షించకూడదని బీఆర్‌ఎసకు సూచించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066